RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 114 ISSUE NO : 114 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శుక్రవారం,అక్టోబర్,24,2025 Friday,October,24,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4/-



## ఇజ్రాయెల్ అమెరికా రక్షిత ప్రాంతం కాదు: నెతన్యాహు

ఢిల్లీ,: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ తన భద్రతను తానే చూసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. "ఇజ్రాయెల్ అమెరికా రక్షిత ప్రాంతం కాదు, మా భద్రతా నిర్ణయాలను మేమే తీసుకుంటాం" అని ఆయన వ్యాఖ్యానిం చారు. గాజా కాల్పుల విరమణ ఒప్పంద పురోగతిపై చర్చించేందుకు నిన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో ఆయన సమావేశమ య్యారు. ఈ సమావేశానికి ముందు నెతన్యాహు మీడియాతో మాట్లాడుతూ.. "ఇజ్రాయెల్ అమెరికా ఆధీనంలో పనిచేస్తుందనే లేదా అమెరికా ఇజ్రాయెల్ నిర్ణయాలను ప్రభావితం చేస్తుందనే వాదనలు నిరాధారమైనవే. మా దేశ భద్రత విషయాల్లో ఎవరినీ ఆధారపడమని చెప్పాలనుకుంటున్నాను" అన్నారు. గాజాలో అంతర్జాతీయ దళాలను మోహరించాలన్న ప్రతిపాదనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, "ఆ ప్రాంతంలో భవిష్యత్తులో ఎదురయ్యే ముప్పులను తిప్పికొట్టే విషయంలో ఇజ్రాయెల్ స్వయంగా చర్యలు తీసుకునే స్వేచ్ఛ కోల్పోకూడదు" అని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ పర్యటనలో ఉన్న జేడీ వాన్స్ కూడా నెతన్యాహుతో సమావేశానికి ముందు విలేకరులతో మాట్లాడుతూ "శాంతి మార్గంలో అనేక సవాళ్లు ఉన్నాయి.



## పార్టీ ముఖ్య నేతలతో
# కేసీఆర్ భేటీ

- ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భేటీ
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రధానంగా చర్చ
- హాజరైన హరీశ్‌రావు సహా పలువురు మాజీ మంత్రులు, ముఖ్య నేతలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** జూబ్లీహిల్స్ శాసనసభ నియో జకవర్గ ఉప ఎన్నికను బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠా త్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగి వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఎర్రవల్లి లోని తన ఫామ్‌హౌస్‌లో పార్టీకి చెందిన కీలక నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ కీలక సమావేశానికి మాజీ మంత్రులు హరీశ్ రావు, జగదీశ్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సునీతా లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి వంటి ముఖ్య నేతలతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవ ర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన ప్రచార కార్యక్ర మాలు, ముఖ్యంగా ఇంటింటి ప్రచా రం, ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరే నాయకుల అంశాలపై ఈ భేటీలో కూలంక షంగా చర్చిం చినట్టు సమాచారం. ఉప ఎన్ని కలో విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులందరినీ సమాయత్తం చేయాలని ఈ సమావేశంలో కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది.



## చిత్తశుద్ధితోనే గాజాలో
# శాంతి

### పరస్పర విశ్వాసం కూడా ముఖ్యం

గాజా,అక్టోబర్23 : కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చి పది రోజులు గడిచినా తమ జీవితాల్లో చెప్పుకోదగ్గ మార్పులేమీ కనిపించడం లేదని అటు పాలస్తీనియన్లు, ఇటు ఇజ్రాయిల్స్ వాపోతున్నారు. ఇజ్రాయిల్ బలగాలు చెదురుమదురుగా కాల్పులు జరుపుతునే వున్నాయని, ఆహార ట్రక్కులు రాకుండా అడ్డుకుంటునే వున్నాయని, దాంతో తమకు పాట్లు తప్పడం లేదని వారు పేర్కొం టున్నారు.



## రేవంత్ పాలనలో
# దర్జాగా సెటిల్‌మెంట్లు

- ఎవరికీ వచ్చినట్టు వారు దోచుకుంటున్నారు
- కాంగ్రెస్ అవినీతిలో అధికారులు భాగస్వామ్యం కావొద్దు
- సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కేవలం సెటిల్‌మెంట్లు తప్ప ఏమీ నడవడం లేదని బీఆర్ఎస్ వర్కి ంగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ ఆర్ విమర్శించారు. ఒక మంత్రి ఇం టికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలే దు. స్వయంగా ముఖ్యమంత్రి అనుచ రుడు, అప్పుడు రోహిన్ రెడ్డి బెదిరించా రని, తుపాకీ రేవంత్ రెడ్డే ఇచ్చిందని మంత్రి కుమార్తె చెప్పారన్నారు. ము ఖ్యమంత్రే తుపాకీ ఇచ్చి పంపించాడ ని ఆరోపణ చేసినప్పుడు, సీఎం సిగ్గు లేకుండా మౌనంగా ఉన్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి సిగ్గు ఉంటే కనీసం ఈ అంశంపైన స్పందించా లని డిమాండ్‌చేశారు. రేవంత్ రెడ్డి వంటి బలహీన ముఖ్యమంత్రిని ప్రప ంచంలో ఎప్పుడూ చూడలేదని, స్వయంగా నీపైన మంత్రి బిడ్డే ఆరోపణ లు చేస్తే ఆ మంత్రిని పక్కకు జరపలే వు. స్వయంగా నీ మంత్రులు మీపై ఆరోపణలు చేస్తున్నా కనీసం వారిని ముట్టుకోలేని బలహీన ముఖ్యమంత్రి వి అని ధ్వజమెత్తారు. తన పరిపాలన పైన, మంత్రుల పైన ఎలాంటి పట్టు లేదని తేలిపోయిందన్నారు. దావూద్ ఇబ్రహీం లాంటి ముఖ్యమంత్రిని తరిమేసుకుంటేనే తెలంగాణకు పట్టిన శనిపోతుందన్నారు.




## లక్ష్యం రూ.లక్ష కోట్ల
# పెట్టుబడులు

- -లైఫ్ సైన్సెస్ లో 5 లక్షల మందికి ఉపాధి
- -2030 నాటికి కల్పించేలా రోడ్ మ్యాప్
- -త్వరలోనే అందుబాటులోకి "కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ
- -ఆస్‌బయోటెక్ 2025 సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** లైఫ్ సైన్సెస్ లో 2030 నాటికి కొత్తగా రూ.లక్ష కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి... 5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ ఆస్‌బయోటెక్, విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం సం యుక్త నిర్వహణలో మెల్ బోర్న్ లో నిర్వహిస్తున్న ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో ఆయన గురువారం కీలకోపన్యాసం చేశారు. రెండేళ్లలో తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలు, అవకాశాలు, ఇక్కడ పెట్టుబ డులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. తెలం గాణను "గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్ "గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటు న్న చర్యలను వెల్లడించారు. భౌగోళికంగా 11వ స్థానం, జనాభాలో 12వ స్థానంలో ఉన్నప్పటికీ, దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో తెలంగాణ వాటా 5 శాతం కంటే ఎక్కువగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.



## వచ్చే మూడ్రోజుల్లో
# భారీ వర్షాలు

### హెచ్చరించిన వాతావరణశాఖ

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 12గంటల్లో ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలను ఆనుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత 12గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందని చెప్పింది.



## రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి
# చరమగీతం పడేనా

### రష్యాపై ఒత్తిడి పెంచే యత్నంలో ట్రంప్ చమురు సంస్థలపై నిషేధంతో చర్యలు

వాషింగ్టన్, :రష్యా అధ్యక్షుడు పుతిన్ , ట్రంప్‌ల భేటీ వాయిదా పడిన నేపథ్యంలో అనేక వార్తలు ప్రచారంలోకి వస్తున్నాయి. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలపై ఆయన ఆంక్షలు విధించారు. రష్యాపై ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ ఆఫీస్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించడమే కాకుండా శాంతి పక్రియపై రష్యాకు నిబద్ధత లేకపోవడం వల్లే ఈ ఆంక్షలు విధించినట్లు తెలిపింది. తమ నిర్ణయం ఆ దేశ చమురు రంగంపై ఒత్తిడి పెంచుతుందని, దీనివల్ల రష్యా ఆర్థికవ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వ్యాఖ్యానించింది. శాశ్వత శాంతి పూర్తిగా రష్యా చర్చలు జరపడానికి రావడంపై ఆధారపడి ఉందని వెల్లడించింది. ట్రంప్ మాట్లాడుతూ.. ఇవి అపారమైన ఆంక్షలన్నారు. అయితే, ఇవి ఎక్కువకాలం ఉండవని, ఈలోపు యుద్ధ సమస్య పరిష్కారమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ చర్యకు ఇదే సరైన సమయం అని తాను భావిస్తున్నట్లు కూడా తెలిపారు.

# ఉగ్రవాదులు స్వాతంత్ర్య యోధులా?

## ఐరాసలో పాక్‌పై భారత్ ఫైర్!

- ఐరాసలో మరోసారి పాకిస్థాన్ వక్రబుద్ధి
- ఉగ్రవాదులను స్వాతంత్ర్య యోధులుగా అభివర్ణన
- పాక్ ద్వంద్వ నీతిని తీవ్రంగా ఖండించిన భారత్
- ప్రపంచ ఉగ్రవాదానికి పాకిస్థానే కేంద్ర స్థానం అని స్పష్టీకరణ - పాక్‌కు ఇండియా గట్టి కౌంటర్




ఐక్యరాజ్యసమితి: అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని ప్రదర్శించింది. భారత్‌పై దాడులకు పాల్పడుతున్న ఉగ్రవాదులను 'స్వాతంత్ర్య యోధులు'గా చిత్రీకరించి, వారి చర్యలను సమర్థించేందుకు విఫలయత్నం చేసింది. అయితే, పాకిస్థాన్ కుటిల ప్రయత్నాన్ని భారత్ తీవ్రం గా తిప్పికొట్టింది. ప్రపంచ ఉగ్రవాదానికి పాకిస్థానే కేంద్ర స్థానమని, దాని ద్వంద్వ నీతి, కపట వైఖరి మరోసారి బట్టబయలయ్యాయని ఐక్యరాజ్యసమితి (ఐరాస) వేదికగా గట్టిగా నిలదీసింది. ఐరాస సాధారణ సభలోని మూడో కమిటీ బుధవారం ఉగ్రవాద నిరోధక చర్యలపై చర్చ నిర్వహించింది. ఈసందర్భంగా పాకిస్థాన్ ప్రతినిధి ముహమ్మద్ జావేద్ అజ్మల్ మాట్లాడుతూ, విదేశీ ఆక్రమణను ఎదిరించే ప్రజల హక్కును, ఉగ్రవాదాన్ని వేరుగా చూడాలని వాదించారు. అంతర్జాతీయ చట్టాలు, ఐరాస తీర్మానం 46/51 కూడా ఇదే విష యాన్నిస్పష్టం చేస్తున్నాయని తప్పుడు వాదనలు వినిపించారు. పాకిస్థాన్ వాదనను భారత ప్రతినిధి, ఫస్ట్ సెక్రటరీ రఘూపురి తీవ్రంగా ఖండిం చారు. మానవత్వానికే పెను ముప్పుగా పరిణమించిన ఉగ్రవాదాన్ని సమర్థించడం సిగ్గుచేటని అన్నారు. "ఉగ్రవాదం అనేది మానవత్వపు మూలాలపై దాడి చేసే అత్యంత ఘోరమైన నేరం. పాకిస్థాన్ ద్వంద్వ నీతి, కపటత్వం ప్రపంచానికి తెలుసు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఎన్నో ఉగ్రదాడులతో పాకిస్థాన్‌కు సంబంధాలున్నాయి.

# హెచ్ఎంటి పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకువస్తాం

- త్వరలోనే పునరుద్ధరణకు కృషి చేస్తా
- హెచ్ఎంటీ భూకబ్జాలపై చర్యలు
- చింతల్ హెచ్ఎంటీ పరిశ్రమను సందర్శించిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు









**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23, (తెలంగాణ దిశ)** :దీనస్థితిలో ఉన్న దేశానికే తలమానికమైన హిందూస్థాన్ మెషిన్ టూల్స్(హెచ్ఎంటీ) పరిశ్రమకు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తానని హెచ్ఎంటి తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ పాట్రన్, మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి. కుమారస్వామితో సమస్యలపై చర్చించి పరిశ్రమ పూర్వ వైభవం తెస్తామని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని హెచ్ఎంటీ పరిశ్రమను ఆయన గురువారం సందర్శించారు. బెంగుళూరులో 1953వ సంవత్సరంలో స్థాపించినప్పటి నుంచి అత్యుత్తమ ఉత్పత్తుల తయారీతో వెలుగొంది, దేశ వ్యాప్తంగా ఆరు శాఖలకు విస్తరించి ఎంతో మందికి ఉపాధి కల్పించిందని ఆయన కొనియాడారు. అటువంటి పరిశ్రమ ప్రస్తుతం నిస్తేజంగా మారి మూతపడే స్థితి చేరిందని, అందులో పని చేసే కార్మికులు, వారి కుటుంబాలు కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని హెచ్ఎంటీ శాఖల్లో ఊహించిన స్థాయిలో ఉత్పత్తి లేక దీనస్థితి రాజ్యమేలుతుందన్నారు. పరిశ్రమలో పని చేసే కొందరు ఉద్యోగులు, సిబ్బంది దీనస్థితిలో ఉన్న హెచ్ఎంటీని వృద్ధిలోకి తీసుకురావడానికి సమస్యల పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ ఇప్పటికీ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. హెచ్ఎంటీ పరిశ్రమను పునర్ వ్యవస్థీకరణ కోసం అధికారుల నుంచి నివేదికలు తీసుకొని క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తున్నామని అన్నారు. దీనికి కొంత సమయం కావాలన్నారు. ప్రస్తుతం మనుగడలో ఉన్న ఇతర కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలతో గానీ, అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలతో గాని హెచ్ఎంటి పరిశ్రమను అనుసంధానం చేసే విధంగా సమాలోచనలు జరుపుతున్నామని ఆయన తెలిపారు. హెచ్ఎంటీ భూ కబ్జాలపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా వాటి పరిరక్షణపై చర్చించామని, రక్షణ సిబ్బందికి సూచనలు చేశామని, త్వరలోనే వాటిని కూడా సంబంధిత రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయంతో నిర్మూలిస్తామని అన్నారు. కొన్ని భూ వివాదాలు కోర్టు పరిధిలో ఉన్నాయన్నారు. 1964 సంవత్సరంలో చింతల్ లో 888 ఎకరాల్లో ప్రారంభమైన పరిశ్రమ స్థలాల్లో కొంత స్థలాన్ని ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలకు లీజుకు ఇచ్చారని, మిగిలిన స్థలాన్ని ఇటీవల అధికారులు డిజిటల్ సర్వే కూడా చేశారన్నారు. దాని ప్రకారం పరిశ్రమకు సంబంధించిన స్థలాన్ని కాపాడుతామన్నారు. తొలుత నాలుగవ అంతస్తులోని పరిపాలన విభాగ అధికారులు, సిబ్బందితో సమాలోచన సమావేశాన్ని ఆయన నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న హెచ్ఎంటీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి అండగా నిలుస్తానన్నారు. హెచ్ఎంటీ ఉద్యోగులకు 1992 నుంచి చెల్లించాల్సిన వివిధ రకాల బకాయిలను, ఉద్యోగులకు అందాల్సిన పీఎఫ్, ఈఎల్ నగదును వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత సింహారెడ్డి, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్లా జయశంకర్ గౌడ్, బిజెపి నాయకులు పులి బలరాం, సతీష్, కంది శ్రీరాములు, హెచ్ఎంటి ఉద్యోగులు మాదన్న, ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, గిరిధర్, సుబ్బరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భయాన్ని వదిలి సృజనాత్మకతను వెలికి తీయాలి

- జిల్లా కలెక్టర్ మను చౌదరి





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23, (తెలంగాణ దిశ)** :నలుగురిలో మాట్లాడాలంటే మీలోని భయాన్ని, బిడియాన్ని వదిలి మీ ఆలోచనలను బయటికి రావాలంటే తరగతి గది నుంచే నేర్చుకోవాలని, క్లాస్ అయిన తర్వాత టీచర్ చెప్పిన సబ్జెక్టుపై క్లుప్తంగా ఉపన్యాసం ఇవ్వాలని తద్వారా మీలోని స్కిల్స్ మెరుగు పడడంతోపాటు విషయ పరిజ్ఞానం పెరుగుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. కీసర మండలం బోగారంలోని మల్కాజిగిరి, ఘట్కేసర్ ల మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బిసి రెసిడెన్షియల్ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ మీ లోని భయాన్ని విడిచి నలుగురిలో మాట్లాడడం నేర్చుకోవాలని అది మీకు భవిష్యత్తులో చాలా ఉపయోగపడుతుందని అన్నారు. సందర్భోచితంగా మీ ఆలోచనలను బయటికి తేవాలని, తద్వారా మీలో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. అంతే కాకుండా ప్రతి క్లాస్ అయిన తరువాత ఆ క్లాస్ లో చెప్పిన సబ్జెక్టు పై స్టూడెంట్ క్లుప్తంగా స్పీచ్ ఇవ్వాలని అందువల్ల మీలోని స్కిల్స్ మెరుగుపడడంతోపాటు విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. ఆకస్మాత్తుగా ఎవరైన ఉపన్యాసం ఇవ్వమన్నప్పుడు ఆ సంబంధిత సబ్జెక్టు పై మీకున్న అవగాహనతో పరిచయం, బాడి, ముగింపు వంటి అంశాలతో క్లుప్తంగా ముగించాలని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ మీకు ఏఏ సబ్జెక్టు కష్టంగా ఉందని ప్రశ్నించారు. విద్యార్థులు గణితమని బదులిచ్చారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ ప్రతి సమస్యకు ఒకే పద్దతిలో పరిష్కారం కాకుండా ప్రత్యామ్నాయంగా కూడా పరిష్కరించే పద్దతిని నేర్చుకోవాలన్నారు. ఇందుకు టీచర్ల సహాయం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏమేమి కావాలనుకుంటున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వారికి అవసరమైన సలహాలు సూచనలతో పాటు ఆయా రంగాలపై మార్గనిర్దేశం చేసారు. పదవ తరగతి తర్వాత మీ భవిష్యత్తు ప్రణాళికకు అనుగుణమైన సబ్జెక్టులను ఎంచుకొని ఆయా రంగాలలో రాణించాలని, పదవ తరగతి బాగా కష్టపడి చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. అనంతరం డైనింగ్ హాల్, వంట సామాగ్రిని పరిశీలించారు. మెను ప్రకారం భోజనం అందిస్తున్నారా అని అసిస్టెంట్ ప్రిన్సిపల్ పారిజాతాన్ని అడిగి తెలుసుకున్నారు. సిద్దంగా ఉన్న భోజనాన్ని రుచి చూసి, ఉప్పు, కారం తక్కువగా ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలకు అవసరమైన మౌళిక వసతులకు ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, తహసీల్దారు యాదగిరిరెడ్డి, నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది సృజన, మల్లిక, భారతి, ఆశ్రియ, పార్వతి, పూర్ణిమ, లైబ్రరియన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి


- కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ కు వినతి
- సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ తాడూరి - జగన్ కుమార్




**కాప్రా, అక్టోబర్ 23, (తెలంగాణ దిశ)**:ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ కు విజ్ఞప్తి చేశారు. తహసిల్దారుగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గగన్ కుమార్ మాట్లాడుతూ కాప్రా మండల పరిధిలోని ప్రభుత్వ భూముల రక్షణ కోసం చొరవ చూపాలని కోరారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు తహసిల్దార్ పనిచేసిన సుచరిత పరిరక్షించిన భూములను కాపాడాలని కోరారు. వివిధ సర్వే నంబర్లలో ప్రభుత్వ సూచిక బోర్డులు ఏర్పాటు చేసి కంచె వేసినా భూములన్నిటిని కూడా యధావిధిగా రక్షించాలని ఆయన కోరారు. ఇందుకు బైరెడ్డి రాజేష్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ భూములు కాపాడే విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని హామీ ఇచ్చినట్టు తెలిపారు. సమాచారం అందిన వెంటనే ఖచ్చితంగా స్పందిస్తామని, భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహా చారీ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో గోవధ నిరోధక చట్టాన్ని అమలు చేయాలి

- బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొమ్ము మంగమ్మ







**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23, (తెలంగాణ దిశ)** :తెలంగాణలో గోవధ నిరోధక చట్టాన్ని అమలు చేయాలని బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షురాలు, భౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్మ మంగమ్మ డిమాండ్ చేశారు. గో రక్షకుడిపై కాల్పులు సంఘటనకు నిరసనగా గురువారం హైదరాబాద్‌లోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) కార్యాలయం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో ధర్నా కార్యక్రమానికి హాజరైన మంగమ్మ మాట్లాడుతూ బుధవారం రాత్రి పోచారం ఐటీ కారిడార్ సమీపంలో గో రక్షకుడు ప్రశాంత్ కుమార్ అలియాస్ సోనూ సింగ్‌పై కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండించారు. బీజేపీ నాయకులు డీజీపీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకుని అరెస్టు చేసే గోషామహల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తు విడుదల చేశారు. ఈ నిరసన కారణంగా లక్డీకాపూల్, అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. శాంతి భద్రతల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆమె ఆరోపించారు. గోవులను కాపాడే కార్యకర్త ప్రశాంత్ సింగ్‌పై అభాండాలు వేయడం దారుణమని ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గో రక్షణ పేరుతో సమాజానికి సేవ చేస్తున్న వ్యక్తిపై తప్పుడు ఆరోపణలు మోపడం వెనుక దురుద్దేశం ఉందని ఆమె విమర్శించారు. గోవులను రక్షించేందుకు ప్రాణాలను పణంగా పెట్టి పని చేస్తున్న ప్రశాంత్ సింగ్‌పై హత్యాయత్నం చేసిన వారిని కాపాడే ప్రయత్నం ఇది అన్నారు. బాధితుడిని నిందితుడిగా మలచడం శోచనీయమన్నారు. ప్రశాంత్ సింగ్ గో రక్షణ ఉద్యమంలో చురుకైన నాయకుడన్నారు. అతను పశువుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ముందుంటాడని ఆమె తెలిపారు. అలాంటి వ్యక్తిపై దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం వైఖరిని ప్రశ్నించారు. నిజాయితీగల గోరక్షకులపై తప్పుడు కేసులు వేయడం ద్వారా ప్రభుత్వం అక్రమ వ్యాపారులను ప్రోత్సహిస్తోందన్నారు. ఈ దిశలో పోలీసు వ్యవస్థ కూడా ఒత్తిడికి లోనవుతుందేమో అన్న అనుమానం కలుగుతోందని ఆమె అన్నారు. గో రక్షకులకు బిజెపి అండగా ఉంటుందన్నారు. బీజేపీ ఎల్లప్పుడూ ధర్మపరుల, సేవాభావం గల కార్యకర్తల వెన్నంటే ఉంటుందన్నారు. ప్రశాంత్ సింగ్‌పై జరిగిన అన్యాయాన్ని సహించమని స్పష్టం చేశారు. ఈ ఘటనపై బీజేపీ నేతలు, గో రక్షణ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తక్షణం విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్ర రెడ్డి, రోజా తదితరులు పాల్గొన్నారు.

## పెరాలసిస్ వారి కోసం ఆవిష్కరణ

**హైదరాబాద్,తెలంగాణ దిశ** : టెక్నాలజీ సాయంతో పూర్తిగా శరీరం పక్షవాతానికి గురైన వారికి సహాయం అందించే పరికరాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు రూపొందించారు. ఈ నూతన ఆవిష్కరణ పక్షవాత రోగులకు స్వతంత్రంగా జీవించే అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ పరికరం సహాయంతో రోగులు తమ వీల్‌చైర్‌ను నియంత్రించడం, అర్జెంట్‌గా ఎదైనా అవసరం అయితే అభ్యర్థించడం, ఇంట్లోని విద్యుత్ పరికరాలను కూడా ఆపరేట్ చేయడం సాధ్యమవుతుంది.బయోమెడికల్ ఫైనల్ ఇయర్ ఇంజినీరింగ్ చదువుతున్న ఈ విద్యార్థులు రూపొందించిన ఈ ప్రాజెక్ట్‌కు 'పక్షవాత రోగుల కోసం ఇంటిగ్రేటెడ్ సహాయక సాంకేతిక వ్యవస్థ అని పేరు పెట్టారు. ఈ ఆవిష్కరణ 'హాక్-ఎ-బోర్డ్ హ్యాకథాన్' ఫైనల్‌లో మొదటి బహుమతిని గెలుచుకుంది. ఈ పరికరం పని చేయడానికి ముఖ్యంగా మూడు టెక్నాలజీలను ఉపయోగించారు. ముఖ గుర్తింపు సాఫ్ట్‌వేర్ . వినియోగదారు ముఖ కదలికలను గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎసీ).. దీని ద్వారా ఇంటిలోని స్విచ్‌లు వంటి వాటిని నియంత్రించవచ్చు. బాహ్యంగా జత చేసిన స్క్రీన్.. ఆదేశాలను వీక్షించడానికి ఉపయోగపడుతుందిఈ బృందంలోని హారిక అనే విద్యార్థి మాట్లాడుతూ.. మెడ కింది భాగం నుండి కండరాల కదలికను కోల్పోయిన రోగులు కుటుంబ సభ్యులపై పూర్తిగా ఆధారపడటం తప్ప వేరే మార్గం లేదని అన్నారు. అలాంటి వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతోనే ఈ ఉత్పత్తిని రూపొందించినట్లు, దీనిని ఏ వీల్‌చైర్‌కు లేదా బెడ్‌కు అయినా జత చేయవచ్చని వివరించారు. వినియోగదారు ముక్కు కొన స్థానాన్ని ట్రాక్ చేయడం ద్వారా వివిధ పనులు చేస్తుంది. వీల్‌చైర్‌కు జతచేసిన స్క్రీన్ ముందు వినియోగదారు ముఖాన్ని లేదా తలను కదిలించి.. ఒక నిర్ణీత స్థానంలో మూడు సెకన్ల పాటు ఆపితే.. యాక్షన్ ఎంపిక అవుతుంది. అత్యవసర పరిస్థితుల్లో ముందుగా నమోదు చేసుకున్న కొన్ని నంబర్‌లకు కాల్ చేసి సహాయం కోరడానికి కూడా ఇది అవకాశం ఇస్తుంది. దీనివల్ల ఇతరులపై ఆధారపడటం తగ్గుతుంది.ఈ ప్రాజెక్ట్‌లో పనిచేసిన మరో విద్యార్థి వెంకట జైదీప్ దత్తా మాట్లాడుతూ.. ఈ వ్యవస్థను ప్రాథమిక శిక్షణతో కూడా ఆపరేట్ చేయవచ్చని.. ఇది అందుబాటులో, చౌకగా ఉంటుందని తెలిపారు. మార్కెట్లో ప్రస్తుతం ఉన్న ఖరీదైన ఉత్పత్తులకు ఇది తక్కువ ధరకే అంటే.. సుమారు రూ.8,000 నుండి రూ.10,000 మధ్య ఉంటుందన్నారు. ముఖ్యం గా.. మాట్లాడలేని వారికి కూడా ఈ వ్యవస్థ ఎంతో ఉపయోగపడు తుంది. ఆహారం, నీరు కావాలని కోరడం లేదా రెస్ట్ రూమ్‌కి వెళ్ళడా నికి సహాయం అడగడం వంటి ప్రాథమిక అవసరాలకు దీనిని వినియో గించుకోవచ్చు. ఈ వ్యవస్థ ఇంగ్లీషుతో పాటు తొమ్మిది భారతీయ భాషలలో సమాచార మార్పిడికి సపోర్ట్ చేస్తుందన్నారు.

# యువత ప్రతిభతో కష్టపడి ఉన్నత స్థానాలు సాధించడం గర్వకారణం





- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, అక్టోబర్ 23, (తెలంగాణ దిశ) :**

బిటెక్‌లో డిస్టింక్షన్ సాధించి, ప్రముఖ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ లో డిజిటల్ స్పెషలిస్ట్ ఇంజనీర్ ఉద్యోగం సాధించిన తన వ్యక్తిగత సహాయకుడు గంధమల్ల వేణు కుమార్తె గంధమల్ల కళ్యాణిని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. గురువారం బోయినపల్లిలోని మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి కళ్యాణిని శాలువాతో సత్కరించి, స్వీటు తినిపించి అభినందించారు.

యువత తమ ప్రతిభతో, కష్టపడి ఇలాంటి ఉన్నత స్థానాలు సాధించడం సమాజానికి గర్వకారణమని అన్నారు. కళ్యాణి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# సంపాదకీయం

## బీహార్ లో కులమే ప్రధానం...

బిహార్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. మొత్తం 2 దశల్లో బిహార్ ఎన్నికలను నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. మొదటి విడత ఎన్నికలు వచ్చే నెల 6వ తేదీన.. రెండో విడత అదే నెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపింది. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఏర్పాటు చేసి అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నారు. తొలి విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఈనెల 10వ తేదీన ప్రారంభం కానుండగా.. రెండో విడత ఈనెల 13వ తేదీన మొదలు కానుంది. ఇక దేశవ్యాప్తంగా ఉన్న ఉపఎన్నికల తేదీలను కూడా ఈసీ వెల్లడించింది.బీహార్ ఓటర్ల జాబితా వివాదం మధ్య, కొన్ని రోజుల్లోనే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు తమ ఎన్నికల వ్యూహాలను మెరుగుపరుచుకుంటున్నాయి. కానీ యథాప్రకారం అభ్యర్థుల ఎంపికలో కులం కార్డే కేంద్ర బిందువు అవుతుంది. ఏదైనా ఎన్నికల్లో రెండు విధాలుగా ఓటర్లను ప్రలోభపరచవలసి ఉంటుంది. ఐదేళ్ల క్రితం లాలూప్రసాద్ అప్పటి ఎన్నికలను అగ్డా (అగ్ర వర్గాలు), పిచ్చడా (వెనుకబడిన వర్గాలు) మధ్య పోరాటంగా అభివర్ణించారు. బిజెపిని సంప్రదాయ అగ్రకులాల, ఉన్నత వర్గాల పార్టీగా ప్రకటించారు. 2024లో 'ఇండియా కూటమి' కూడా రెండు విధాలుగా ప్రచారాన్ని ముందుకు సాగించాలని ఆకాంక్షించింది. వెనుకబడిన వర్గాలపైనే దృష్టిపెట్టి మరింత సంరక్షణ వారికి అవసరమని ప్రచారం సాగించింది బీహార్‌లో వెనుకబడిన వర్గాల సమీకరణకు సుదీర్ఘ చరిత్ర ఉంది. వలస కాలంనుంచే ఈ తరహా ఉద్యమాలు మొదలయ్యాయి. ఇవి రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు అధికారాన్ని కట్టబెట్టాయి. ఈ వెనుకబడిన వర్గాల సమీకరణే ఎన్నికల పోటీకి సాధనంగా ఉపయోగపడుతుంది. ఉన్నతవర్గాలు, తక్కువస్థాయి వర్గాలు అన్న తేడాయే విచక్షణకు దారితీస్తుంది. ఏదెలాగున్నా పొత్తులు, ప్రతిపొత్తుల ఆట, మొత్తంమీద పార్టీ వ్యవస్థలో రాజకీయ చీలికలు ఈ రెండు కోణాల దృష్టిని నిత్యం క్లిష్టం చేస్తున్నాయి. చారిత్రకంగా చూస్తే బిజెపి అభ్యర్థుల ఎంపిక ఉన్నత కులాల అనుకూలంగానే ఉంటుంది. 2020 లో బిజెపి 74 మంది ఎంఎల్ఎల్లో 33 మంది (40%) ఉన్నత కులాల వారే. అలాగే ఎక్కడా బిజెపి ముస్లిం అభ్యర్థులను ఎంపిక చేయదు. అంటే దీని అర్థం మిగతా అభ్యర్థులు ఒబిసి(26), ఇబిసి(2) నుంచి ఎంపిక చేసిన వారే. దీనికి విరుద్ధంగా జెడియు 43 మంది ఎంఎల్ఎల్లో 22 మంది ఒబిసి, ఇబిసిలకు చెందినప్పటికీ కేవలం 10 మంది మాత్రమే ఉన్నత కులాల వారు ఉన్నారు. చాలామంది జెడియు ఎంఎల్ఎల్లో ఏడుగురు కుర్మీలు, నలుగురు యాదవులతో కలుపుకుని స్థానిక ప్రాధాన్యం కలిగిన ఒబిసి గ్రూపులకు చెందినవారే. మరోవైపు ఆర్‌జెడి నిర్మొహమాటంగా పూర్తిగా యాదవులకే అనుకూలంగా ఉంటుంది. 2020లో . 44 సీట్లలో 26ను గెలుచుకుంది. బిజెపి, జెడియుకు భిన్నంగా ఆర్‌జెడి ముస్లిం అభ్యర్థులను నియమించింది. కాంగ్రెస్ కూడా అలాగే చేసింది. వాస్తవానికి ప్రధాన పార్టీలన్నిటిలో కాంగ్రెస్ లోనే ముస్లిం ఎంఎల్ఎల జనాభా ఎక్కువ. బిజెపి, జెడియు లేదా ఆర్‌జెడి ఏదైనా ఎన్నికైన ఒబిసి ఎంఎల్ఎల్లో మెజార్టీ స్థానిక ప్రాధాన్యం కలిగిన సామాజిక వర్గాలవారే ఎంపికయ్యారు. ఇబిసిలు ప్రచార వాక్చాతుర్యానికి కేంద్రబిందువే అయినప్పటికీ, చాలావరకు మినహాయింపబడ్డారు. బీహార్ జనాభాలో ఇబిసిలు దాదాపు 36 శాతం నుంచి 40 శాతం ఉన్నప్పటికీ, 2020 అసెంబ్లీలో వారి ప్రాతినిధ్యం కేవలం 11 శాతానికి పరిమితమైంది. చాలా పార్టీలు తమ టికెట్ల పంపిణీలో వైవిధ్యం చూపించినప్పటికీ ఫలితాలలో పెద్ద చీలిక కనిపించింది. తీవ్రమైన కుల విభజనే కీలకమవుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 22 శాతం ఓట్లతో ఆర్‌జెడి అతిపెద్ద పార్టీగా తెరపైకి వచ్చింది. 2014 నుంచి హిందీ బెల్టులో బిజెపి ఆధిపత్యం వహిస్తున్నా ఓట్లలో అయిదోవంతు మాత్రమే పొందగలిగింది. అభ్యర్థుల ఎంపికలో వైవిధ్యం చూపించాలని బిజెపి కాంక్షిస్తున్నా, అధికారంలో ఉండడానికి మిత్రవర్గాల పొత్తుపైనే ఆధారపడవలసి వస్తోంది. ముఖ్యంగా దాని ప్రధాన మిత్రపక్షం జెడియు తన జాతి మతపరమైన జాతీయవాద భాగాన్ని పంచకుండా ఇప్పటికీ సెక్యులర్‌శక్తిగా తన అస్తిత్వాన్ని ప్రదర్శిస్తోంది. కులాల చీలిక, వెనుకబడిన వర్గాల సుదీర్ఘ చారిత్రక ప్రభావం బిజెపి హిందుత్వవాదాన్ని అడ్డుకుంటున్నాయి. సామాజిక, ఎన్నికల పొత్తుల నిర్మాణానికే మొగ్గుచూపుతున్నాయి. యోగి ఆదిత్యనాథ్ వంటి చరిష్మా కలిగిన హిందుత్వరాజకీయ నేత లేకపోవడం కూడా బిజెపికి మైనస్ పాయింటే. మతపరమైన కేంద్రీకరణ బీహార్‌లో చాలా తక్కువ ప్రభావం చూపుతుంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల ముఖ చిత్రాన్ని పరిశీలిస్తే బీహార్ రాజకీయ వ్యాకరణ మౌలిక స్వరూపం మారే అవకాశం లేదు. 2023లో నితీశ్‌కుమార్ నిర్వహించిన కులాల గణన బట్టి బీహార్ రాజకీయాల్లో కులమే ప్రధాన బలమైన పునాదిగా వెల్లడవుతోంది. ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఓటర్ల జాబితాపై సమగ్ర సర్వే ఒకటి కాగా, మరొకటి ప్రశాంత్ కిశోర్ 'జనసూరజ్' ప్రచారం. పంజాబ్‌లో స్థానిక ఉన్నత వర్గాలను తిరస్కరించి ఓటర్లు బయటనుంచి వచ్చిన ఆమ్‌ఆద్మీపార్టీకి ఎలాగైతే పట్టం కట్టారో అలాగే బీహార్‌లో కూడా జరుగుతుందని ప్రశాంత్ కిశోర్ భవిష్యత్ రాజకీయ అంచనాలు వేస్తున్నారు. కానీ బీహార్ పంజాబ్‌లా కాదు. ఇక్కడ కులం అన్నది చాలా లోతుగా వేళ్లూనుకుంది. కిశోర్ స్వంత వ్యూహం కూడా కులం గణాంకాలను ప్రతిబింబిస్తోంది. ఆయన ప్రచారం కూడా సంప్రదాయ కుల స్వరంపైనే ఆధారపడుతోంది. ఏ పార్టీకి ఫలితాలు ఎలా వస్తాయో చెప్పలేకపోయినా ఇప్పుడు అనిశ్చితి మాత్రం వెంటాడుతోంది.

# జూబ్లీహిల్స్‌లో మహిళా కాంగ్రెస్ ప్రచారానికి విశేష స్పందన

## జూబ్లీహిల్స్ లో మహిళా కాంగ్రెస్ ప్రచారానికి విశేష స్పందన..







**యూసఫ్ గూడ,అక్టోబర్ 23, (తెలంగాణ దిశ):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ గురువారం మహిళా కాంగ్రెస్ చేపట్టిన ప్రచారానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి వర్షా యాదవ్ తదితరులు యూసుఫ్ కూడా గణపతి కాలనీలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఓటర్లకు కరపత్రాలు పంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. ముఖ్యంగా మహిళలు నీరాజనం పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, త్రాగునీరు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆరోగ్య లక్ష్మి, రూ. 500 సిలిండర్ వంటి పథకాలపై మహిళలు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని సునీత రావు ధీమా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయమే ధ్యేయంగా మహిళా కాంగ్రెస్ కృషి చేయాలి







**జూబ్లీహిల్స్, అక్టోబర్ 23, (తెలంగాణ దిశ) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయమే ధ్యేయంగా మహిళా కాంగ్రెస్ కృషి చేయాలని పార్లమెంటు మాజీ సభ్యులు, ఏఐసీసీ సెక్రటరీ, తెలంగాణ ఇంచార్జీ పరిశీలకులు పి. విశ్వనాథ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు సూచించారు. గురువారం యూసుఫ్‌గూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొగలి సునీత రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహిళా కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షురాలు పుస్తకాల కవిత, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఉప ఎన్నికల నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఏడు డివిజన్ల బూత్ కమిటీల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ కార్యకలాపాలపై సునీత రావు విశ్వనాథ్ కు ప్రత్యేకంగా వివరించారు. కాంగ్రెస్ అధిష్టానం జూబ్లీహిల్స్‌లోని ప్రతి బూత్‌కు మంత్రులను ఇంచార్జీలుగా నియమించిన నేపథ్యంలో మహిళా కాంగ్రెస్ బాధ్యతలు స్పష్టంగా వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించే దిశగా మహిళా నాయకులు ప్రజల మధ్యకు వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పోలింగ్ తేదీ వరకు అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు.

# అస్తవ్యస్తంగా రోడ్లు.. జాతర కైనా పూర్తయ్యేనా..?



**వరంగల్,తెలంగాణ దిశ :**తెలంగాణ చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల మధ్య నూతనంగా ఏర్పాటు చేసిన 163 జాతీయ రహదారిపై వరంగల్, ములుగు జిల్లాల పరిధిలో రెండు ప్రధాన వంతెనల నిర్మాణం అసంపూర్తిగా వదిలేయడం వల్ల నిత్యం వేల వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించనుం డగా, ఈసారి జాతర వరకు కూడా రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తారా లేదా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.కొన్నేళ్ల క్రితం 317 కోట్ల రూపాయలతో గతంలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్డును నాలుగు వర్షాలుగా విస్తరించేందుకు 163 జాతీయ రహదారి పేరుతో హైదరాబాదు నుండి భూపాలపట్నం వరకు పనులు చేపట్టారు. హైదరాబాదు నుండి ఆత్మకూరు వరకు రహదారి నిర్మాణం పూర్తి చేశారు. హైదరాబాదు నుండి నేరుగా హనుమకొండ నగరానికి రాకుండానే బైపాస్ రోడ్డు ద్వారా చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని భూపాలప ట్నం వెళ్లడానికి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఇక తాడ్వాయి, ఏటూర్ నాగారం, గోవిందరావుపేట మండలాల పరిధిలో కొన్నిచోట్ల అటవీశాఖ క్లియరెన్స్ లేకపోవడంతో రోడ్డు పనులు విస్తరించక పోగా, పలుచోట్ల వంతెన నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయాయి.ములుగు జిల్లా మల్లంపల్లి వద్ద ఎస్సారెస్పీ కాలువపై ఇరుకైన వంతెన విస్తరణ పనులు ఇటీవలే ప్రారంభించారు. అదేవిధంగా హనుమకొండ జిల్లా కటాక్షపూర్ వద్ద చెరువు మత్తడి వద్ద హై లెవెల్ వంతెన నిర్మాణం నత్తనడకన సాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కటాక్ష పూర్ వద్ద వంతెన నిర్మాణం పూర్తిచేసేంతవరకు ప్రస్తుతం ఉన్న లో లెవెల్ కాజ్ వే కు పటిష్టమైన మరమ్మత్తులు చేపట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. లో లెవెల్ కాజ్ వే పైన గుంతలు ఏర్పడి వర్షం నీటిలో ప్రమాదాల చోటుచేసుకుంటున్నాయి. ఒకవైపు మాత్రమే రోడ్డు కాస్త మెరుగ్గా ఉండగా మరోవైపు పూర్తిగా దెబ్బతిందని, వరద ఉధృతిలో రోడ్డుపై వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని, తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు.దీనికి తోడు భారీ వర్షాలు కురిస్తే ఆ సమయంలో చెరువు మత్తడి పోయడం వల్ల వరద ఉధృతి పెరిగి పూర్తిగా రాకపోకలు నిలిచిపోతున్నాయని, ఫలితంగా పరకాల మీదుగా రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మత్తడి పొంగి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే ములుగు జిల్లా మల్లంపల్లి వద్ద ఎస్సారెస్పీ కాలువపై చాలా ఏళ్ల క్రితం నిర్మించిన ఇరుకు వంతెన కృంగిపోవడంతో రాకపోకలు నిలిపివేసి కొద్ది రోజులు పరకాల మీదుగా దారి మళ్ళించారు. తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టిన జాతీయ రహదారుల శాఖ తాత్కాలికంగా రాకపోకలను ఇటీవల పునరుద్ధరించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుండి చత్తీస్ ఘడ్ రాష్ట్రానికి దగ్గరి మార్గం కావడంతో పాటు నల్గొండ, వరంగల్, ములుగు, జిల్లాలకు ప్రధాన రహదారిగా ఉండడంతో నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తాయి. అలాగే తెలంగాణలో పర్యాటక ప్రాంతాలైన రామప్ప, బోగత, లక్నవరంతో పాటు ప్రతిష్టాత్మకమైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంతం వెళ్లడానికి ఈ మార్గమే ప్రధాన దిక్కుగా మారింది. అయితే కొన్ని ఏళ్ల క్రితం పనులు చేపట్టిన జాతీయ రహదారుల శాఖ ఇరుకుగా మారిన వంతెనల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయకుండా నత్తనడకన సాగిస్తుందని విమర్శలు వస్తున్నాయి.

# పెద్దిరెడ్డి ఫ్యామిలీ దూరమౌతోందా?



కడప, : జైలు నుంచి విడుదలైన మిథున్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిని ఎందుకు కలవలేదు? జగన్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఎందుకు తన ఇంటికి పిలవలేదు? పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సడన్ గా ఎందుకు ప్రెస్ మీట్ పెట్టారు? చంద్రబాబుతో ఎటువంటి ఒప్పందం లేదని ఎందుకు చెప్పారు? చివరివరకు జగన్మోహన్ రెడ్డి తోనే తాము నడుస్తామని ఎందుకు ప్రకటించారు? చంద్రబాబు తమను వేధిస్తున్నారని ఎందుకు చెప్పారు? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. పెద్దిరెడ్డి కుటుంబం అంటేనే చంద్రబాబుకు ప్రత్యర్థి. ఆపై దశాబ్దాల వైరం. అదే పెద్దిరెడ్డి వైయస్సార్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు. రాజశేఖర్ రెడ్డి తో మంచి అనుబంధము ఉంది. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రయాణంలో అడుగులు వేసింది ఈ కుటుంబం. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తరువాత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి జగన్ అత్యంత ప్రాధాన్యం ఇస్తూ వచ్చారు. అయితే సడన్ గా ఈ పరిణామాలు ఏంటి? అనేది పొలిటికల్ వర్గాల్లో ఒక రకమైన చర్చ. వరుసగా జరుగుతున్న పరిణామాలతో ఏదో జరుగుతోందన్న అనుమానాలు మాత్రం పెరుగుతున్నాయి.జగన్మోహన్ రెడ్డి కోసం పరితపించారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అప్పట్లో కాంగ్రెస్‌లో ముఖ్య మంత్రిగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డిని తీవ్రంగా వ్యతిరేకించి.. జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడ్డారు. రాయలసీమ మొత్తాన్ని జగన్మోహన్ రెడ్డి కంట్రోల్లో పెట్టే విధంగా పావులు కదిపారు పెద్దిరెడ్డి. అందుకే జగన్మోహన్ రెడ్డి సైతం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు. అయితే 2024 ఎన్నికల ఫలితాలు జగన్మోహన్ రెడ్డిని ఆశ్చర్యపరిచాయి. పెద్దిరెడ్డి పై అనుమానం పెంచాయి. రాయలసీమ మొత్తం కూటమి ప్రభంజనం సృష్టిస్తే.. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబం ఎలా గెలిచింది అన్నది జగన్మోహన్ రెడ్డిలో పుట్టుకొచ్చిన అనుమానం. ఏదైనా మ్యాచ్ ఫిక్సింగ్ ఉందా? అన్నంతగా అనుమానం పెరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇవి క్రమేపి పెరుగుతూ వచ్చాయి. పెద్దిరెడ్డి కుటుంబాన్ని జగన్ దూరం చేసుకునే పరిస్థితి వచ్చినట్లు బయట ప్రచారం జరుగుతోంది.అయితే ఈ మొత్తం పరిణామాల వెనుక సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారు అన్నది ప్రధాన ఆరోపణ. బయట కూడా అదే ప్రచారం సాగుతోంది. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితులు, పార్టీలో నెంబర్ 2 స్థానానికి ఎదిగిన నేతలను.. ఒక పద్ధతి ప్రకారం బయటకు పంపించడంలో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఉందన్నది ఒక అనుమానం. ముఖ్యంగా కొన్ని జిల్లాల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం ఆధిపత్యాన్ని సహించలేకపోయారట సజ్జల.

# ఆలోపతితో పాటు.. ఇతర వైద్య సేవలు



**అనంతపురం,తెలంగాణ దిశ :** ఏపీలో ఆయుష్ వైద్య సేవలను మెరుగుపరచడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్ అన్నారు. ఆయుర్వేద, హోమియో, యూనాని, ప్రకృతి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆసుపత్రులను కొత్తగా ఏర్పాటుచేసేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోనే తొలి నేచర్ క్యూర్ వైద్య కళాశాల వైజాగ్ లో రాబోతుంది. ఇందులో 2026 27 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు ప్రారంభం కాబోతున్నా యి. విశాఖ, కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధమవు తున్నాయి. అలాగే...విశాఖ నగరంలోనే ప్రభుత్వ ఆయుర్వేద మందుల తయారీ, నాణ్యత పరీక్షల ప్రయోగ శాల కూడా రాబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం.. 2016?17 లో నేచర్ క్యూర్ ఆసుపత్రి (ప్రకృతి వైద్య కళాశాల), రెండు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చూపుతున్న చొరవతో కాకినాడ ఆసుపత్రికి రూ.7.17 కోట్లు, విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రికి రూ.4.18 కోట్లు, నేచర్ క్యూర్ వైద్య కళాశాలకు రూ.4.08 కోట్లు మంజూరయ్యా యని వైద్య శాఖ ప్రకటన రిలీజ్ చేసింది. కేంద్రం నుంచి మూడు సంవత్సరాల తరువాత నిధుల విడుదల అవుతున్నాయనీ దీనివల్ల ఆయుష్ వైద్య సేవలు మెరుగుపడుతున్నా యని మంత్రి సత్యకుమార్ అన్నారువిశాఖలోని విమ్స్ ప్రాంగణంలో రూ.16.40 కోట్లతో చేపట్టిన నేచర్ క్యూర్ వైద్య కళాశాలలో 2026?27 విద్యా సంవత్సరం నుంచి బ్యాచులర్ ఆఫ్ నాచురోపతి అండ్ యోగా సైన్సెస్ (బీఎన్వైఎస్) కోర్సులో తరగతులు ప్రారంభం కానున్నాయి. బీఎన్ వైఎస్ కోర్సులో 50 సీట్ల భర్తీకి కేంద్రం ఆమోదం తెలుపనుంది. ఈ కళాశాల పక్కనే.. రూ.14.85 కోట్ల వ్యయంతో 50 పడకలతో చేపట్టిన ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి నిర్మాణపనులు కూడా పూర్తయ్యేద శలో ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ప్రజలకు త్వరలోనే అందుబాటులోనికి వస్తాయి. వీటి ఆధారంగా కేంద్రం అడ్మిషన్స్ కు అనుమతి ఇస్తునీది. గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ అయినందున అడ్మిషన్స్ త్వరగా స్టార్ట్ చేయడానికి వెసులుబాటు ఉంది.నేచర్ క్యూర్ వైద్య కళాశాల ఏర్పాటుకు తగ్గట్లు ప్రత్యేకంగా నేచర్ క్యూర్ ఆసుపత్రి ఏర్పాటుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 50 పడకలతో ఈ ఆసుపత్రి ఏర్పాటుపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. సుమారు రూ.16 కోట్లు కేంద్రం నుంచి రానున్నాయి.విశాఖలోని శొంఠ్యాం ప్రాంతంలో సుమారు రూ.6 కోట్లతో ఆయుర్వేద ఫార్మసీ,డ్రగ్ టెస్టింగ్ లేబరోరేట రీల భవన నిర్మాణాలు పూర్తికావొచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుమారు రూ.5 కోట్లతో పరికరాలు, యంత్రాలు, ఇతర వాటి కొనుగోళ్ల ప్రక్రియ జరగనుంది.కాకినాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో 50 పడకలతో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ఇక్కడ ప్రారంభించేందుకు వీలుగా అవసరమైన వైద్య పరికరాలు, యంత్రాల కొనుగోళ్లు జరుగుతున్నాయి. మూడు నెలల్లోగా ఈ ఆసుపత్రి సేవలు ప్రజలకు అందుబాటులోనికి రానున్నా యి. నేషనల్ ఆయుష్ మిషన్ కింద కాకినాడలో ఆయుర్వేద వైద్య కళాశాల,శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో ఆయుర్వేద వైద్య కళాశా లల ఏర్పాటుఆమోదం కోసం కేంద్ర ఆయుష్ శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ వెల్లడించా రు. ధర్మవరంలో ఆయుర్వేద కళాశాలకు అనుబంధంగా ఉండాల్సిన ఆయుర్వేద ఆసుపత్రిని 50పడకలతో ఏర్పాటుచేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

# రేవంత్ ను ఆడేసుకుంటున్న బీఆర్ఎస్?




**హైదరాబాద్,తెలంగాణ దిశ :** బీహార్ రాష్ట్రంలో త్వరలో శాసనసభకు ఎన్నికలు జరగబో తున్నాయి. ఈ ఎన్నికల్లో గెలవడం ఇండియా కూటమికి అత్యంత ఆవశ్యకంగా మారింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి జీవన్మరణ సమస్యగా మారింది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో ఆ పార్టీ విజయం సాధిస్తామనే ధీమా లో ఉండేది. కానీ ఆ పార్టీ ఊహించిన ఫలితం రాకుండా పోయింది. దీంతో అప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ బిజెపిని లక్ష్యంగా చేసుకొని విమర్శలను మొదలు పెట్టింది. ఓటు చోరీ అనే అస్త్రాన్ని ప్రయోగించింది. రాహుల్ గాంధీ అయితే ఏకంగా బీహార్ లో ప్రధానమంత్రిని లక్ష్యంగా చేసుకొని వినూత్నంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఈ ర్యాలీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ముందు వరుసలో ఉంటున్నారు. రాహుల్ గాంధీ అయితే ఏకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశించి ఓట్ల చోరీకి పాల్పడ్డ వ్యక్తి అంటూ విమర్శిస్తున్నారు.బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ పిలుపుమేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ వెళ్లారు. రాహుల్ గాంధీ చేపడుతున్న ఓటు అధికారి ర్యాలీలో రేవంత్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో తాము చేపట్టిన కుల గణన గురించి.. మహిళలకు ఉచితంగా కల్పిస్తున్న ఫ్రీ బస్సు గురించి.. అన్నదాతలకు చేసిన రుణాల మాఫీ గురించి రేవంత్ వివరించారు.. బీహార్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరాన్ని రేవంత్ వివరించారు. రేవంత్ కు హిందీ మీద పట్టు ఎక్కువ కాబట్టి బీహార్ ప్రజలకు అర్థమయ్యే విధంగా మాట్లాడారు.. రాహుల్, ప్రియాంక తో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.. ఇది సహజంగానే తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు ఉత్సాహాన్ని కలిగించింది. కొంతకాలంగా రేవంత్ ను రాహుల్ దూరం పెడుతున్నారనే విమర్శలకు సరైన సమాధానం లభించినట్లయిందని కాంగ్రెస్ శ్రేణులు భావించాయి. వారి ఆనందాన్ని దూరం చేశారు జన్ సూరజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిషోర్.ప్రశాంత్ కిషోర్ బీహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఆయన గతంలో ఎన్నికల వ్యూహకర్తగా ఉండేవాడు. ఆ తర్వాత రాజకీయ నాయకుడిగా మారిపోయారు. ఒక పార్టీని కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుత బీహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రిగా రేవంత్ బీహార్ ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ తరపున చేస్తున్న నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ స్పందించారు.." అసలు రేవంత్ రెడ్డి ఎవరు? ఆయనకు బీహార్ రాష్ట్రంలో ఏం పని? ఎన్నికల జరుగుతున్న సమయంలో బీహార్ ప్రజలను అవమానించేలా మాట్లాడారు.. ఇప్పుడు ఆయన బీహార్రాష్ట్రానికి వచ్చి ఓట్లు అడుగు తున్నారు. ఒకవేళ రేవంత్ గనుక గ్రామాల్లోకి వచ్చి ఉంటే కర్రలు తీసుకొని తరిమే వాళ్ళు. బీహార్ రాష్ట్రాన్ని అవమానించడం కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి కూడా అలవాటే. ఇది రాహుల్ గాంధీ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తోందని" ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు. అయితే ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్.. భారత రాష్ట్ర సమితి నాయకులను ఉద్దేశించి విమర్శలు చేస్తున్న క్రమంలో బీహార్ ప్రస్తావన వచ్చింది. కెసిఆర్ పూర్వికులు బీహార్ నుంచి వచ్చిన వారిని.. బీహార్ వారి మనస్తత్వం దోపిడీ చేసే వ్యక్తుల మాదిరిగా ఉంటుందని రేవంత్ వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలను ఇప్పుడు ప్రశాంత్ కిషోర్ ఉటంకించారు.. ప్రశాంత్ కిషోర్ చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా విభాగం విపరీతంగా సర్కులేట్ చేస్తోంది..

# రంగంలోకి ట్రాఫిక్ మార్షల్స్!

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు హైదరాబాద్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా 50 ట్రాఫిక్ పెట్రోలింగ్ బైక్లను, 100 మంది ట్రాఫిక్ మార్షల్స్ను అందుబాటులోకి తెచ్చారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రైవేట్ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు."హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్తరపున ట్రాఫిక్కు సంబంధించిన రెండు ముఖ్యమైన కార్యక్ర మాలు ప్రారంభించాం. ట్రాఫిక్ ఫోరమ్ కృషితో 100 మంది ట్రాఫిక్ మార్షల్స్ను, 50ట్రాఫిక్ బైక్లను ప్రారంభించాం. వీటన్నింటినీ ప్రైవేట్ సంస్థలు అందించాయి. ఈ బైక్లు ట్రాఫిక్ జామ్లను నియంత్రించడ ంలో చాలా ఉపయోగపడతాయి. త్వరలో మరో 500 మంది ట్రాఫిక్ మార్షల్స్ను, 100 బైక్లను తీసుకురావాలని ప్రణాళికలు రూపొందిం చాం" అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించా రు. సీపీ సి.వి.ఆనంద్ తనఎక్స్ పోస్ట్లో ఈకార్యక్రమం గురించి మరిన్ని వివరాలు పంచుకున్నారు. ఈ చొరవ పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్మోడల్లో అనేక కార్పొరేట్, పౌర సంస్థల సహకారంతో చేపట్టినట్లు ఆయన తెలిపారు.తాజాగా ప్రవేశపెట్టిన పెట్రోలింగ్ బైక్లు (బజాజ్ అవెంజర్ 220 క్రూజ్) అధునాతన సాంకేతికతతో రూపొందించినవి. వీటిలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ (ఖం), జీపీఎస్ ట్రాకింగ్, డాష్బోర్డ్, బాడీ-వోర్న్ కెమెరాలు వంటివి ఉన్నాయి.

ఈ ఫీచర్లు ట్రాఫిక్ నియంత్రణకు, నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడానికి, అత్యవసర పరిస్థితులకు త్వరగా స్పందించడానికి ట్రాఫిక్ పోలీసులకు సహాయపడతాయి. ట్రాఫిక్ మార్షల్స్గా విధులు నిర్వర్తించే ందుకు తొలిసారిగా భారతదేశంలోనే ట్రాన్స్జెండర్ వ్యక్తులను కూడా నియమించారు. ఎంపికైన 100 మంది ట్రాఫిక్ మార్షల్స్ను నగరం లోని ప్రధాన కూడళ్లు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో పోలీసులు పర్యవేక్షణ లోఉండి సహాయం చేయడానికి పంపించారు. వీరికి15 రోజులపాటు శిక్షణ ఇచ్చారు.

# అప్పుచేసి పప్పన్నమా?!



పెళ్లి' అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యమైన వేడుక. ఇదే కారణంతో చాలామంది తమ దగ్గర డబ్బు లేకపోయినా.. లక్షల్లో అప్పు చేసి నలుగురికీ పప్పన్నం పెడుతున్నారు. పెళ్లిని ఘనంగా చేసుకోవడం మంచిదే, కానీ అప్పుల టెన్షన్లతో మనశ్శాంతి కోల్పోవడం మాత్రం సరైంది కాదని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. ఇటీవలి సర్వే ప్రకారం.. మధ్యతరగతి వాళ్లలో ఎక్కువమంది పర్సనల్ లోన్ తీసుకుని మరీ పెళ్లిళ్లను ఆర్భాటంగా చేసుకుంటున్నట్లు తేలింది. వీరిలో చాలామంది నెలనెలా ఈఎంఐలు కట్టడానికి సతమతమవుతున్నారట. మరికొందరైతేఇల్లు కట్టుకోవడానికి దాచుకున్న డబ్బు మొత్తాన్ని కూడా రెండు రోజుల పెళ్లి కోసం ఖర్చు చేసేస్తున్నారట. ఈ క్రమంలో పెళ్లిళ్లను మినిమలిస్టిక్గా చేసుకుంటే ఆర్థికంగా ఎలాంటి నష్టం ఉండదని నిపుణులు చెబుతు న్నారు. అందుకోసంఎక్కడెక్కడ ఖర్చు తగ్గించుకోవచ్చోముందుగానే ప్రణాళిక వేసుకోవాలని సూచిస్తున్నారు. అలంకరణ: సాధారణంగా మినిమలిస్టిక్ వెడ్డింగ్లో అలంకరణలు చాలా తక్కువగా ఉంటాయి. ప్లాస్టిక్పూలు, భారీ లైట్లు కాకుండా.. మామూలు పువ్వులు, మొక్కలతో అలంకరణ చేయొచ్చు. పెళ్లి మంటపం నుంచి ఇంటి దగ్గర డెకరేషన్ వరకు అన్నిట్లోనూ మినిమలిస్టిక్గా ఆలోచించాలి. మన బడ్జెట్ని బట్టి చాలా ముఖ్యం అనుకున్న వాళ్లను ఆహ్వానిస్తే సరిపోతుంది. దానివల్ల ఫంక్షన్ హాల్ నుంచి భోజనాల వరకు అన్నిట్లోనూ ఖర్చు తగ్గుతుంది. తక్కువైనా భోజనాల్లో రుచికర మైన వంటకాలను పెట్టుకోవచ్చు. దుస్తులు: సోషల్ మీడియా పెరగడంతో చాలామంది ఫ్యాషన్ ప్రపంచంతో పోటీ పడాలనుకుం టున్నారు. దాంతో సెలెబ్రిటీ మాడల్ బ్రైడల్ డ్రెస్సులు అంటూ లక్షలు ఖర్చుపెడుతు న్నారు. అలాకాకుండా కుటుంబ ఆచారాన్ని బట్టి దుస్తులను ఎంచుకుంటే చాలావరకు ఖర్చు తగ్గుతుంది. అంతేకాకుండా, కొంచెంక్రియేటివ్గా ఆలోచించి కొనుక్కున్న దుస్తులతో అందంగా ముస్తాబవ్వొచ్చు. ఇలా మినిమలిస్టిక్గా ఆలోచిస్తూ తక్కువ ఖర్చులో ఆనందంగా పెళ్లి చేసుకోవచ్చు. దానివల్ల అప్పులు ఉండవు కాబట్టి కుటుంబంతో సంతోషంగా ఉండొచ్చు.

# భారీగా తగ్గనున్న సిమెంట్ ధరలు..!



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** సిమెంట్పై ప్రస్తుతం ఉన్న 28శాతం జీఎస్టీ రేటును 18 శాతానికి తగ్గించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. ఈ తగ్గింపు నిర్మాణ రంగానికి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఊతమిస్తుంది. వినియోగదారులకు కూడాఇళ్ల నిర్మాణం మరింత చౌకగా మారే అ వకాశం ఉంది.: వ్యక్తులు కొనుగోలు చేసే టర్మ్ ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీని సున్నాకి తగ్గించే ప్రతిపాదన కూడా కౌన్సిల్ ముందుకు రానుంది. ఈ చర్య ఆరోగ్య బీమాను ప్రోత్సహించి, దేశంలో బీమా పరిధిని పెంచేందుకు తోడ్పడుతుంది. ప్రస్తుతం మధ్యస్థం నుండి హై-ఎండ్ సెలూన్లపై విధించే 18శాతం జీఎస్టీని 5శాతానికి తగ్గించవ చ్చని భావిస్తున్నారు. ఈ మార్పు సాధారణ ప్రజలకు సెలూన్ సర్వీసుల ను మరింత అందుబాటులోకి తీసుకొస్తుంది ఆహార, వస్త్ర వస్తువులన్ని ంటినీ 5శాం పన్ను శ్లాబ్లోకి తీసుకురావాలని ప్రతిపాదించారు. ఇది ఆహార, వస్త్ర పరిశ్రమలలో వర్గీకరణ సమస్యలను తొలగించి, పన్ను విధానాన్ని మరింత సులభతరం చేస్తుంది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో జీఎస్టీ వ్యవస్థను పూర్తిగా పునఃపరిశీలించే అవకాశం ఉంది.

వివిధ పన్ను శ్లాబ్లను కేవలంరెండు ప్రధాన శ్లాబ్లుగా ఏకీకృతం చేయాలని కౌన్సిల్ భా విస్తోంది.కొన్ని విలాసవంతమైన వస్తువులపై 40శాతం పన్ను కొనసాగిం చవచ్చు.ఈ ప్రతిపాదనలు జీఎస్టీ వ్యవస్థను సరళీకృతం చేసి, పన్ను విధానంపై ఉన్న గందరగోళాన్ని తగ్గించడానికి ఉపయోగపడనున్నాయి.

అయితే పశ్చిమ బెంగాల్ వంటి కొన్ని రాష్ట్రాలు40శాంపన్ను పరిమితిని మరింత పెంచాలని కోరాయి. కానీ అధికారులు ఇదిచట్టపరమైన సవరణలను కోరుతుందని, ప్రజల్లోకితప్పుడు సంకేతాలు వెళ్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. 8ఏళ్ల క్రితంజీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి పన్ను వ్యవస్థను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, వినియోగదారులకు, ప్రభుత్వా నికి ప్రయోజనం కలిగేలా సమతుల్యం చేయడానికి ఈసమావేశం ఒకముఖ్యమైన వేదికకానుంది. ఈ నిర్ణయాలన్నీ అమలైతే, ప్రజలకు ధరల భారం తగ్గే అవకాశం ఉంది

# అడారి ఆనంద్ కుమార్‌కి కీలక పదవి: తెలుగు తమ్ముళ్ల ఫైర్

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** అడారి ఆనంద్ కుమార్.. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు. కా షాయ కండువా కప్పుకున్న ఆరు నెలల్లోనే? అది కూడా ఎలాంటి సంఘ్ బ్యాక్గ్రౌండ్ లేకుండా రాష్ట్ర స్థాయి కీలక పదవి లభించడం కమలదళంలో కొత్త ట్రెండ్. ఇప్పుడీ పరిణామం బీజేపీ కంటే టీడీపీ వర్గాల్లోనే ఆసక్తికరమైన చర్చకు తెరతీసింది. కారణం, రాజకీయంగా చెక్ పెట్టేందుకు జరిగిన ప్రయత్నాలను లాబీయింగ్ ద్వారా తిప్పికొట్టడంలో ఆనంద్ సక్సెస్ అవ్వడమేనంటున్నారు. టీడీపీతో ఆడారి ఫ్యామిలీది మూడున్నర దశాబ్దాల అనుబంధం. ఉమ్మడి విశాఖ జిల్లా రాజకీయాలు విజయ విశాఖ కో ఆపరేటివ్ డెయిరీ చుట్టూ తిరుగుతుంటాయి. ఐదు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఎంపిక చేసేది టీడీపీ హైకమాండ్ అయినా తెరవెనుక వ్యూహాలను అమలు చేసి పార్టీకి విజయాలను అందించడంలో విశాఖ డెయిరీ మాజీ చైర్మన్ అడారి తులసీరావుది కింగ్ మేకర్ ఇమేజ్. మాడుగుల, చోడవరం, పెందుర్తి, యలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో రైతులు, పాల డెయిరీ సంఘాలతో ఉన్న నెట్ వర్క్ కారణంగా? అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్దేశించే స్థాయిలో ఆయన లాబీయింగ్ చేసేవారనేది టీడీపీ వర్గాల టాక్. ఈ కారణంతోనే డెయిరీ వ్యవహారాలపై వచ్చిన ఆరోపణల మీద 2004 ? 2009 మధ్య అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ నిర్వహించింది.అయితే, ఆ నివేదికలు., యా జమాన్యంపై తీసుకున్న చర్యలు బహిర్గతం కాకపోగా అసలు చర్చల్లోకి రావడం మానేసి చాలా కాలం అయింది. ఈ పరిస్థితుల్లో.. 2019ముందు తెలుగుదేశం పార్టీలో యాక్టివ్ పాలిటిక్స్ ప్రారంభించారు తులసీరావు కుమారుడు అడారి ఆనంద్ కుమార్. తండ్రి కేవలం తెర వెనక రాజకీయం చేయగా.. ఆనంద్ మాత్రం ఆన్ స్క్రీన్ ఎంటరైపోయారు. 2019 ఎన్నికల్లో అనకాపల్లి లోక్సభ సీట్లో టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగారాయన. రాజకీయ కుటుంబం, సామాజిక, ఆర్థికంగా పటిష్టంగా ఉండటంతో ఆనంద్పై ఆఖరి నిముషంలో అభ్యర్థిని మార్చి కొత్త స్కెచ్ వేసి సక్సెస్ అయింది వైసీపీ. అనూహ్యంగా గవర సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సత్యవతి అభ్యర్థిగానిలిపిన ఫ్యాన్ పార్టీ భారీవిజయం నమోదు చేసింది. ఇక వైసీపీ అధికారంలోకి వచ్చాక కుటుంబ పాలనగా వున్న విజయ విశాఖ డెయిరీపై పాలకవర్గం మీద దృష్టి సారించిందనే ప్రచారం జరిగింది.ఆ ప్రచారం నడుమే.. ఎవ్వరూ ఊహించని విధంగా.. వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు ఆనంద్. తండ్రి టీడీపీకి స్టాండ్ అయితే కుమారుడు వైసీపీలో యాక్టివ్ పాలిటిక్స్ మొదలెట్టారు. గ్రేటర్ విశాఖపై పట్టు బిగించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ.. 2024 ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకర్గంపై ఫోకస్ పెట్టింది. ఆ క్రమంలో టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గణబాబుపై పోటీ చేసిన ఆనంద్.. బలమైన అభ్యర్థిగా ప్రొజెక్ట్ అవ్వడంతో ఫలితాలు వచ్చే వరకు ఉత్కంఠ కొనసాగింది. కానీ, కూటమి వేవ్, వైసీపీ అంతర్గత రాజకీయాలు కారణంగా ఆనంద్ ఓడిపోయినట్టు చెప్పుకుంటారు. దీంతో ఆయన యాక్టివ్ పాలిటిక్స్కు దూరం అవుతారని, వ్యాపారాలపైనే దృష్టి సారిస్తారనే ప్రచారం జరిగింది. అందుకు తగ్గట్టుగానే కొన్ని నెలలు కామ్గా ఉన్నారు అడారి. అదే సమయంలోలో కూటమి పార్టీలు కీలక ఆరోపణలను తెరపైకి తెచ్చాయివిశాఖ డెయిరీ నిధులు గోల్ మాల్ అయ్యాయని, కుటుంబ పాలన కారణంగా నష్టం జరుగుతోందని, పాడి రైతుల కష్టానికి ఫలితం లేకుండా పోతోందని ఆరోపించింది టీడీపీ. డెయిరీ యాజమాన్యం ప్రభుత్వ భూమిని కలిపేసుకుందంటూ జనసేన మరో విషయాన్ని బయటపెట్టింది. ఈ పరిణామాలన్నిటి మధ్య? విచారణ కోసం శాసనసభ లో పట్టుబట్టింది టీడీపీ. దీంతో విచారణకు హౌస్ కమిటీని నియమించారు స్పీకర్ అయ్యన్న పాత్రుడు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలోని కమిటీ క్షేత్ర స్థాయి పర్యటన జరిపి.. అసలు వచ్చిన ఫిర్యాదుల కంటే ఎక్కువ, ఇంకా తీవ్రమైన అవకతవకలు జరిగినట్టు అభిప్రాయపడింది. లెక్కలు తీసేందుకు సాంకేతిక సహకారం కూడా అవసరమని భావించింది. దీంతో విశాఖ డెయిరీలో అడారి ఫ్యామిలీ హవా ముగిసినట్టేనన్న ప్రచారం మొదలైంది. కీలకమైన డైరెక్టర్లు టీడీపీలోకి జంప్ అయిపోవడంతో డెయిరీ పాలిటిక్స్ ఆసక్తికరంగా కనిపించాయిఈ వ్యూహాలను ఆనంద్ ఎలా ఎదుర్కొంటారన్న చర్చ జరుగుతుండగానే మాస్టర్ స్ట్రోక్ ఇచ్చారాయన. అనూహ్యంగా బీజేపీ తీర్థం పుచ్చేసుకోవడం?..దానికి పార్టీ ముఖ్య నాయకత్వం నుంచి పూర్తిస్థాయి సానుకూలత వ్యక్తం కావడం ఆసక్తికర పరిణామం. కేవలం డెయిరీ మీద పట్టు నిలబెట్టుకోవడం కోసమే ఆనంద్ సేఫ్ గేమ్ ఆడారన్న అభిప్రాయం వ్యక్తం అయింది. అదలా ఉండగానే? ఇప్పుడు అడారికి రాష్ట్రపార్టీ ఉపాధ్యక్ష పీఠం లభించింది. ఇది కూటమిలో ప్రధాన భాగస్వామిగా వున్న తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఊహించనిది.

# కష్టం ఎక్కడో మేము అక్కడ ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ..

## పోగుల చిన్నయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

**మందమర్రి,తెలంగాణ దిశ :** బిర్లా ఓపస్పెయింట్స్ మేనేజర్ భరత్ పాప లౌక్య యాంసాని పుట్టిన రోజుసందర్భంగా అనంతరం ఉపధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్ మాట్లాడుతూ.పోగుల చిన్నయ్య దీపక్ నగర్ లో నివసిస్తూ ఉంటారు గత కొంతకాలంగా పెరాలిసిస్ వ్యాధితో బాధపడుతుంటే కొంతమంది స్థానికులు మాప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీకి సమాచారం ఇవ్వడం జరిగిం ది. 4000/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.పేద ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా మా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీతరఫున వారికి ఏదో ఒక సహాయం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.కార్యక్రమానికి సహకరించిన బిర్లా ఓపస్ మేనేజర్ భరత్ గారికీ ప్రత్యేక ధన్యవాదములు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజకుమార్, ఎండి జావిద్ పాషా, సొసైటీ నాయకులు మధుకర్,తదితరులు పాల్గొన్నారు.



# సాదాబైనామాలకు లైన్ క్లియర్




హైదరాబాద్, : సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న వారికి గుడ్ న్యూస్ వచ్చేసింది. జీవో 112ను అమలును నిలిపివేస్తూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఎత్తివేసింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సాదా బైనామాల దరఖాస్తులకు మోక్షం కలగనుంది.రాష్ట్రంలో సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం 2020లో నాటి బీఆర్ఎస్ సర్కార్? జీవో 112ను జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలు కాగా? మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యాయి. అప్పట్నుంచి ఈ ప్రక్రియపై విచారణ కొనసాగుతూనే ఉంది. అయితే గతంలో ఇచ్చిన ఉత్తర్వులను ఎత్తివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. సాదాబైనామాల క్రమబద్ధీకరణ – చాలా ఏళ్ల క్రితం లేదా పూర్వపు రోజుల్లో కొందరు ఇతరుల నుంచి భూమిని కొనుగోలు చేసినప్పుడు కేవలం కాగితాలపై ఒప్పందాలు రాసుకునేవారు. దానిపై సంతకాలు మాత్రమే ఉండాలి.

వీటికి ఎలాంటి చట్టబద్ధత ఉండదు. అధికారికంగా ఎలాంటి రిజిస్ట్రేషన్ పత్రాలు కూడా ఉండవు. వీటినే సాదాబైనామాలు అంటారు. ఇలా రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా సాగు చేసుకుంటున్న వారికి పలు రకాలుగా ఇబ్బందులు వస్తున్నాయి. ఇలాంటి అంశాలపై దృష్టి పెట్టిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సాదాబైనామాల క్రమబద్ధీకరణను తెరపైకి తీసుకొచ్చింది. ఇలాంటి భూములనూ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలు కల్పించాలని నిర్ణయించింది.

2014 జూన్ 2వ తేదీ ముందు వరకున్న సాదాబైనామా కొనుగోళ్లను 2016లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తొలిసారిగా క్రమబద్ధీకరించింది. అప్పట్లో 12.64 లక్షల దరఖాస్తులు అందాయి. వెరిఫికేషన్ తర్వాత 6 లక్షలకుపైగా దరఖాస్తులకు ఆమోదముద్ర పడింది. ఇక సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం మరోసారి అంటే,,, 2020 అక్టోబరులో రాష్ట్ర ప్రభుత్వం జీవో 112ను ఇచ్చింది. 2020 లో ప్రభుత్వం విధించిన గడువులోగా 9 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి. నాటి ప్రభుత్వం ఇచ్చిన జీవో 112ను సవాల్ చేస్తూ నిర్మల్ జిల్లాకు చెందిన షిండే దేవిదాస్ ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు. పిల్ పై విచారించిన న్యాయస్థానం? ధరణి చట్టంలో నిబంధన లేకుండా క్రమబద్ధీకరణ చేపట్టడం సరికాదంటూ 2020 నవంబరు 11న స్టే ఉత్తర్వులు జారీ చేసింది. అప్పట్నుంచి సాదాబైనామాల ప్రక్రియకు బ్రేక్ పడగా? విచారణ కొనసాగుతూ వచ్చింది. ఆర్వోఆర్ చట్టం- 1971 రద్ద కావటంతో పాటు కొత్తగా భూభారతి చట్టం అమల్లోకి వచ్చినందున ఈ స్టే ఉత్తర్వులను ఎత్తివేయాలని ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. దీనిపై తాజాగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది.

ప్రభుత్వం తరపున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ?. 2014కు ముందు 12 ఏళ్లుగా సాదా బైనామాల కింద కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని వాదించారు. ప్రస్తుతం కొత్తగా భూ భారతి చట్టం తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఇందులో సెక్షన్ 6 ప్రకారం 2014కు ముందు 12 ఏళ్లపాటు భూమి స్వాధీనంలో ఉన్నవారికి క్రమబద్ధీకరణ చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. ఇరువైపు

వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం?గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేసింది. దీంతో సాదా బైనామాల దరఖాస్తులకు మోక్షం కలిగినట్లు అయింది. ఈ తీర్పుపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి స్పందించారు. ఈ తీర్పు లక్షలాది మంది పేద ప్రజల కలలను సాకారం చేస్తుందని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని చెప్పారు. సన్న, మధ్య తరగతి రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను పొందుపరిచామని చెప్పారు. సాదాబైనామాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.

# ఆదుకుంటున్న ఆశ్రయ ఆకృతి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** సమాజంలో వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి సహాయం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో పనిచేస్తున్నాయి. అయితే, వారికి అవసరమైన వైద్యం వారి ఇంటి వద్దకే చేర్చేందుకు ఆశ్రయ ఆకృతి అనే స్వచ్ఛంద సంస్థ ఒక విప్లవాత్మకమైన అడుగు వేసింది. ఆరోగ్య రంగంలో సేవలు అందిస్తున్న ఆప్టమ్ ఇండియా సంస్థ సహకారంతో ఆశ్రయ ఆకృతి స్వచ్ఛంద సంస్థ మొబైల్ హియరింగ్ క్లినిక్‌ను ప్రారంభించింది. అన్ని అత్యాధునిక సదుపాయా లతో ఉన్న ఈ క్లినిక్, హైదరాబాద్‌లోని వెనుకబడిన వర్గాల గడప వద్దకే వెళ్లి చెవి, ముక్కు, గొంతు సంబంధిత వైద్య సేవలను అందించనుంది. ఈ మొబైల్ క్లినిక్ ద్వారా ఆధునిక వైద్య పరికరాలు, వినికిడి పరీక్షలు, ప్రారంభ దశలోనే సమస్యలను గుర్తించడం, సరైన సమయంలో చికిత్స అందించడం వంటి కీలక సేవలు అందుబాటులోకి వస్తాయి. ఈ వినూత్న కార్యక్రమం వినికిడి సమస్యలతో బాధపడుతున్న వారి జీవన నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా, ఆరోగ్య రంగంలో ఉన్న అంతరాలను తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషించనుంది. ఆప్టమ్ హైదరాబాద్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆశ్రయ ఆకృతి వ్యవస్థాపకుడు డి.పి.కె. బాబు, ఆప్టమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఉమా రత్నం కృష్ణన్ గారు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు కమ్యూనిటీ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో పేదలు, అవసరం ఉన్నవారు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవచ్చు. అలాగే, నిపుణులైన ఈఎన్‌టి వైద్యుల నుంచి సలహాలు, సూచనలు పొందవచ్చు. ఈ సందర్భంగా మాట్లాడిన డి.పి.కె. బాబు "ఒక చిన్నారి వినికిడి శక్తిని పొందినప్పుడు వారి ప్రపంచమే ఎలా మారిపోతుందో ఆశ్రయ ఆకృతిలో మేం చూశాం. విద్య, స్నేహాలు, భవిష్యత్తు అవకాశాల కోసం కొత్త తలుపులు తెరుచుకుంటాయి. ఈ మొబైల్ హియరింగ్ క్లినిక్ ఆప్టమ్ ఇండియాతో కలిసి ఈ కలను నిజం చేయడానికి హృదయపూర్వకమైన అడుగు. మా లక్ష్యం కేవలం వినికిడి సమస్యలను గుర్తించి చికిత్స చేయడం మాత్రమే కాదు, వారికి ఆశ, గౌరవం, ఆత్మవిశ్వాసాన్ని తిరిగి తీసుకురావడమే" అని అన్నారు. ఆప్టమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఉమా రత్నం కృష్ణన్ మాట్లాడుతూ, "అర్థవంతమైన మార్పు తీసుకురావడంలో భాగస్వామ్య శక్తిపై మాకు నమ్మకం ఉంది. మా 'ఇన్ ఇండియా, ఫర్ ఇండియా' అనే నినాదంతో, మా సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా నాలుగు లక్షల మందికి పైగా ప్రత్యక్షంగా, దాదాపు పది లక్షల మందికి పరోక్షంగా సేవలు అందించగలిగాం. ఆశ్రయ ఆకృతితో మా భాగస్వామ్యం ఈ లక్ష్యానికి నిదర్శనం.

# కేసీఆర్ కట్టిన ప్రాజెక్టుల వల్లే రైతులకు తీవ్ర నష్టం

**-బ్యారేజీలు కట్టకముందు నీటి ప్రవాహం ఎప్పుడు ఆటంకం కలిగించలే**
**-మంత్రి శ్రీధర్ బాబును విమర్శిస్తే ఊరుకోము**
**-పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు**




**మంథని,తెలంగాణ దిశ :** బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ కట్టిన ప్రాజెక్టుల వల్ల నీటి ప్రవాహం పెరిగి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుం దని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మంథని మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మాజీ ఎంపీపీ కొండ శంకర్ లు మాట్లాడుతూ మీరు కట్టిన బ్యారేజ్ ల వల్లే ఇలా జరుగుతున్నాయని, మీరు బ్యారేజీలు కట్టకముందు నీరు ప్రవాహం ఎప్పుడైనా ఆటంకం కలిగిందా, ఎప్పుడైనా పొలాలు మునిగాయ అని ప్రశ్నించారు. వర్షాకాలం లోపల వర్షాలు పడితే విపత్తు అనేది వస్తది దాని రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. నువ్వు ఏ రోజైనా అధికారంలో ఉన్నప్పుడు వరదలు వస్తే, మంథని ప్రజలను పరామర్శించావా, నువ్వు ఏ విధంగానైనా వాళ్లకి సహాయం పడ్డావా అని ప్రశ్నించారు. మా నాయకుడు మేం అందరం కలిసి వరదలు వస్తే, వారికి ఏదైనా సమస్య వస్తే, మేమంద రం కలిసికట్టుగా ఉండి పరామర్శించామన్నారు. మేం ఖచ్చితంగా ప్రజల లోపట సేవ చేస్తాం మా నాయకుడు, మేం ఖచ్చితంగా ప్రజలలో కూడా నిలబడే తీరుతాం వారికి ఏ సమస్య వచ్చినా మేము అండగా ఉంటామని అన్నారు. మా నాయకుడు శ్రీధర్ బాబునినీ నోటికిఎంత వస్తే అంత మతిభ్రమించి మాట్లాడుతున్నావ్, మంథని నియోజకవర్గంలో ఉన్న మా కాంగ్రెస్ పార్టీ నాయకులను, మా కార్యకర్తలను కూడా అంటున్నావ్, నువ్వు ఇంకొకసారి మా నాయకుడిని గాని, మా కార్యకర్తలని గాని నీ నోటికి ఎంత వస్తే అంత మాట్లాడితే ఊరుకోబోమని తస్మాత్ జాగ్రత్త పుట్ట మధు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసుకుల ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోటీకార్ కిషన్ జి, మంథని మండల యూత్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, మాజీ సర్పంచులు నాగుల రాజయ్య, దోరగొల్ల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సదయ్య, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మంథని శ్రీనివాస్, గుండా రాజు, రోడ్డ రాజేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర..?

**నెల్లూరు,తెలంగాణ దిశ :** రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు రౌడీషీటర్లు ప్లాన్ చేసిన విషయం బయటపడింది. రౌడీషీటర్ శ్రీకాంత్ కు ప్రధాన అనుచరుడైనజగదీష్ అనేవ్యక్తి సహచరమిత్రులతో మాట్లా డుతున్న వీడియో వైరల్‌గా మారింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేను చంపేస్తే డబ్బే డబ్బు అంటూ వారు మద్యం మత్తులో మాట్లాడుకుం టున్న వీడియో వైరల్ అయింది. దీంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర జరిగినట్లు తేలిందని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల రౌడీషీ టర్ శ్రీకాంత్‌కు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పెరోల్‌కు సంబంధించి సిఫార్సుకూడా చేసిన సంగతితెలిసిందే. అయి తే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని చంపించాలను కుంటున్నదెవరు? వారికి డబ్బులు ఇస్తామన్నది ఎవరుఅన్నది పోలీసు ల విచారణలో తేలనుంది. అయితే కోటంరెడ్డి అనుచరులు మాత్రం తమ ఎమ్మెల్యేను హత్య చేయడానికి వైసీపీ ముఖ్యనేత ఒకరు ప్లాన్ చేశారని చెబుతున్నారు. శ్రీధర్ రెడ్డిని హత్యచేస్తే డబ్బే డబ్బు అంటూ మద్యం మత్తులోమాట్లాడిన వీడియో ఒకటి సోషల్ మీడియా లో వైరల్‌అయింది. అయితే ఆ వీడియోలో ఎవరిపేర్లు వినిపించలే దు. దీనిపై కోటంరెడ్డి అనుచరులు మాత్రం వీరి వెనక వైసీపీ నేతలు ఉన్నారని చెబుతుండటంతో సింహపురి రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ వీడియోపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా స్పందిం చారు. ఈ వీడియో విషయం తన దృష్టికి వచ్చిందని, అయితే తనను చంపేందుకు వైసీపీ నేతలు కొందరు కుట్ర చేశారన్న అనుమానాలు కలుగుతున్నాయని ఆయన మీడియాతో చెప్పారు. దీనిపై నెల్లూరు జిల్లా ఎస్పీకూడా స్పందించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోను చూశామని, రౌడీ షీటర్ శ్రీకాంత్ అనుచరుడు జగదీష్ ఈ వ్యాఖ్యలు చేయడం వెనక ఎవరున్నారన్న దానిపై తాము దర్యాప్తు చేస్తామని చెబుతున్నారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకు కుట్ర చేసిందెవరు? వారి ప్లాన్ వెనక ఉన్నదెవరు? అన్నదాని పై దర్యాప్తుచేస్తా మని అంటున్నారు. మద్యం మత్తులో హత్య ప్రణాళికపై చర్చించిన జగదీష్, మహేష్, వినీత్ లను పట్టుకుంటే తప్ప అసలు విషయాలు తెలియవు.

# కర్ణాటక-తెలంగాణ మధ్య మరో ట్రైన్



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** దేశంలో కొత్తగా నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులు రానున్నాయి. దీని ద్వారా భారతీయ రైల్వే లైన్లలో కొత్తగా 565 కిలోమీటర్లు చేరనున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గం సమావేశంలో ఈ మేరకు ఆమోదం లభించింది. కనెక్టివిటీ, సరుకు రవాణా, ప్రాంతీయ అభివృద్ధిని పెంచే లక్ష్యంతో సుమారు రూ.12,328 కోట్ల విలువైన నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను కేబినెట్ ఆమోదించింది. ఈ ప్రాజెక్టులలో గుజరాత్ లోని కచ్ ప్రాంతంలో ఒక కొత్త రైలు మార్గం రానుంది. కర్ణాటక, తెలంగాణ, బీహార్, అస్సాంలలో మల్టీ-ట్రాకింగ్ పనులు ఉన్నాయి. గుజరాత్‌లోని కచ్ జిల్లాలోని దేశల్పర్ హాజిపిర్ లూనా, వాయోర్? లఖ్‌పత్ రైలు మార్గం మారుమూల ప్రాంతాలకు రైలు కనెక్టివిటీని అందిస్తుంది. రూ.2,526 కోట్ల అంచనా వేసిన ఈ ప్రాజెక్ట్‌గుజరాత్ లోని రైల్వే నెట్‌వర్క్‌కు 145 రూట్ కి.మీ, 164 ట్రాక్ కి.మీలుగా వస్తుంది. ఈ ప్రాజెక్టు మూడు సంవత్సరాలలో పూర్తవుతుందని భావిస్తున్నారు. ఇది ఉప్పు, సిమెంట్, బొగ్గు, క్లింకర్, బెంటోనైట్ రవాణాను సులభతరం చేయడమే కాకుండా, రాన్ ఆఫ్ కచ్, హరప్పా సైట్ ధోలావీరా,కోటేశ్వర్ ఆలయం, నారాయణ్ సరోవర్, లఖ్‌పత్ కోటల కు కనెక్టివిటీ పెంచడం ద్వారా పర్యాటకా నికి పెద్ద ఊపునిస్తుంది. మొత్తం 13 కొత్త స్టేషన్లు ఈ ప్రాజెక్టులో భాగంగా వస్తాయి. దీని వలన 866 గ్రామాలు, దాదాపు 16 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుంది.

ఇక కర్ణాటక-తెలంగా ణ రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు రాష్ట్రాల్లో రూ.5,012 కోట్ల వ్యయంతో సికింద్రాబాద్ వాడి వరకు మూడో, నాల్గో లైన్ ప్రాజెక్టును కూడా మంత్రివర్గం ఆమోదిం చింది.

ఈ 173 కి.మీ మార్గం ఐదు సంవత్సరాలలో పూర్తవుతుంది. బీహార్‌లో 53 కి.మీ. విస్త రించి రూ.,156 కోట్ల వ్యయంతో భాగల్పూర్‌జమాల్‌పూర్ మూడో లైన్ ప్రాజెక్ట్ మూడు సంవత్సరాలలో పూర్తవుతుంది. అస్సాంలో రూ.3,634కోట్ల వ్యయంతో 194 కి.మీ.లను కవర్ చేసే ఫుర్కేటి ంగ్ న్యూ టిన్సుకియా డబ్లింగ్ ప్రాజెక్ట్ నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయడానికి ప్లాన్ ఉంది. ఈ ప్రాజెక్టులు కలిసి భారతీయ రైల్వే నెట్‌వర్క్‌కు 565 రూట్ కిలోమీటర్లను కొత్తగా వస్తాయి. ఈ కొత్త ప్రాజెక్టులు రద్దీని తగ్గిస్తాయి, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగు పరుస్తుంది. ప్రయా ణికుల, సరుకు రవాణా సేవలను మెరుగుపరు స్తుంది. ఇది బొగ్గు, సిమెంట్, ఉక్కు, కంటైనర్లు, ఎరువులు, పెట్రోలి యం ఉత్పత్తులు, వ్యవసాయ వస్తువులు, ఆటోమొబైల్స్ తరలింపుకు కూడా సపోర్ట్ చేస్తుంది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలపై బిఆర్ఎస్

# అనాసక్తి




**ఎన్నికకు దూరంగా ఉండాలనేయోచనలో పార్టీ?**

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఉప రాష్ట్రపతి ఎన్నికల సమయం దదగ్గర పడుతున్నా విపక్ష బిఆర్ఎస్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కాంగ్రెస్, ఎన్‌డిఎ కూటమిలకు తాము దూరమని ఇప్పటికే కెటిఆర్ ప్రకటించారు. ఈ రెండింటి వల్ల ఒరిగిందేమీ లేదని అంటోంది. దీనిని బట్టి చూస్తుంటే ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఎన్నికల్లో పాల్గొనడం వల్ల వచ్చే ఉపయోగం ఏమీ లేదని కెటిఆర్ గట్టిగానే వాదిస్తున్నారు. దీంతో వచ్చే నెల 9న జరుగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నకిలో ఎన్‌డిఎ అభ్య ర్థికి గానీ, విపక్షాల అభ్యర్థికి గానీ ఓటు వేయకుండా తటస్థంగా ఉండాలని పా ర్ట అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రా నికి సెప్టెంబర్ 9లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తా రో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బిఆర్ ఎస్ మద్దతు ఇస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తేల్చి చెప్పారు. అయితే ఇప్పటివరకు కెటిఆర్ డిమాండ్ పై కాంగ్రెస్ పార్టీ కానీ, బిజెపి పార్టీ స్పందించలేదు. నిజానికి యూరియా సమస్య కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉంటుంది. దీనికి కాంగ్రెస్‌తో పెద్దగా సంబంధం లేదు. అందువల్ల అధికార పార్టీ యూరియా సరఫరా చేస్తే బిజెపికి మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ రాజీనామాతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు జర గబోతున్నాయి. ఓటింగ్ విషయంలో బిఆర్ఎస్ వ్యూహం ఏంటనే విషయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికలో పార్లమెంట్ ఉభయ సభల సభ్యులే ఓటర్లు. బిఆర్ఎస్‌ఉకు లోక్‌సభలో ప్రాతినిధ్యం లేదు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, కె.ఆర్ సురేష్ రెడ్డిలు ఎంపీలుగా కొనసాగుతున్నారు. వీళ్లు ఎవరికి ఓటేస్తారనేది ఆసక్తికరంగా మారింది. 2022లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో ఎన్‌డిఎ కూటమి తరపున ద్రౌపది ముర్ము, ఇండియా కూటమి తరపున మాజీ కేంద్ర మంత్రి యశ్వంత్ సిన్హా పోటీ- చేయగా, అప్పుడు తెలంగాణ సిఎంగా ఉన్న కెసిఆర్ ఇండియా కూటమి అభ్యర్థి యశ్వంత్ సి న్హాకు మద్దతు ప్రకటించారు ప్రస్తుతం ఉప రాష్ట్రపతి ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ ఎలాంటి వైఖరిని తీసుకోబో తున్నారన్నది చర్చనీయాంశంగా మారిం ది. బిజెపిలో బిఆర్ఎస్ పార్టీని విలీనం చే సేందుకు ప్రయత్నాలు జరిగాయనే ప్రచా రం ఇటీ-వల విస్తృతంగా జరిగింది. ఇలాం టి సమయంలో ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ఇస్తే బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అనే అంటూ మరోసారి విలీన ప్రచారం తెర మీదికి వ చ్చే అవకాశం ఉంటుందని, ఒకవేళ విపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సపోర్ట్ చేశారన్న ప్రచారం జరుగుతుందని పార్టీ అధి ష్టానం భావిస్తున్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రాధాన్యతల కారణంగా ఎవరికి మద్దతు ఇచ్చినా సమస్య తలెత్తిందని, కాబట్టి ఉపరాష్ట్ర ఎన్నికలో తటస్థంగా ఉండడమే ఉత్తమం అని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కెటిఆర్ కూఅ తన సన్నిహితలు వద్ద ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అంటున్నారు. అంతెందుకు బహిరంగంగా కూడా ఆయన ఇవే వ్యాఖ్యలు చేశారు. కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకుదూరంగా ఉండడమే మంచిదనే అభిప్రాయంలో పార్టీ ఉంది.

# అమెరికా చదువులకు బైబై!

**ఆ దేశానికి వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్యలో భారీ తగ్గుదల**

**ట్రంప్ ఆంక్షలతో ప్రత్యామ్నాయ దేశాల వైపు మన యువత చూపు**



న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దెబ్బ విద్యార్థులపై గట్టిగా పడటంతో యూఎస్ వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య ఈ ఏడాది గణనీయంగా తగ్గిపోయింది. ఇది కొవిడ్ మహమ్మారి సమ యంలో నమోదైన తగ్గుదలను సూచిస్తున్నది. న్యూయార్క్ టైమ్స్ విశ్లేషించిన ట్రేడ్.జీవోవి డాటా ప్రకారం 2025లో ఆగస్టులో అమెరి కాకు వచ్చే భారతీయ విద్యార్థుల సంఖ్య గత ఏడాది ఆగస్టుతో పోలిస్తే 44 శాతం తగ్గింది. భారతీయ విద్యార్థులు అమెరికాలో ఉన్నత చదువులకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తుంటారు. ముఖ్యంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మేథమేటిక్స్ (స్టెమ్) కోర్సులు ఎక్కువ గా చదువుతుంటారు. అయితే ట్రంప్ తీసుకున్న నిర్ణయాలతో అంతా తలకిందులైంది. దీంతో ఈ ఏడాది పరిస్థితి వేరేగా ఉంది. ఏకంగా 44 శాతం మంది విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. ఇది మిగిలిన అన్ని దేశాల కన్నా భారీ తగ్గుదలగా పేర్కొంటున్నారు. అయితే మొత్తం మీద అన్ని దేశాల విద్యార్థుల సంఖ్య 19 శాతం తగ్గుదల నమోదు కాగా, భారతీయ విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంది.భారతీయ విద్యార్థులు తగ్గారా?: అమెరికాకు వెళ్లే విద్యార్థుల సంఖ్య అనూహ్యంగా తగ్గిపోయిందంటే, విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య తగ్గిపోయినట్టు మనం భావించ రాదు. ఎందుకంటే మన దేశం నుంచి అమెరికాకు వెళ్లడం తగ్గిందేమో కానీ, విద్యార్థులు దానికి ప్రత్యామ్నాయ దేశాలను ఎంపిక చేసుకుని వెళ్తున్నారు.వారు తమ గమ్యాలను ఇప్పుడు బహుముఖం చేస్తున్నారు. వారు ఇప్పుడు కెనడా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ, కొన్ని అరబ్ దేశాలను అమెరికాకు ప్రత్యామ్నాయాలుగా ఎంచుకుంటున్నారు. కాగా, భారత్‌తో పాటు మిగిలిన దేశాల విదేశీ విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో వాటి దుష్పరిణామాలను అమెరికా యూనివర్సిటీలు ఇప్పటికే స్పష్టంగా ఎదుర్కొంటున్నాయి.

# భారత్ నిర్ణయాలను శాసించలేం

**ఎవరితో సంబంధాలు కొనసాగించాలన్నది వారి ఇష్టం**

**రష్యా చమురు కొనుగోళ్లే భారత్ ఆర్థకి వృద్ధికి కారణం కాదు**

**ట్రంప్ సలహాదారు జెమిసన్ గ్రీర్ వెల్లడి**



**న్యూయార్క్,తెలంగాణ దిశ :**అమెరికా అధ్యక్షుడికి మెల్లగా సొంత వర్గం నుంచే వ్యతిరేకత వస్తోంది. ఆయన చర్యలు కొందరు జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో యాదార్థాలన ముక్కుసూటిగా చెప్పేస్తున్నారు. ప్రధానంగా రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోలుపై ట్రంప్ తీరును తప్పుపడుతున్నారు. భారత్ సార్వభౌమత్వ దేశమని ట్రంప్ సలహాదారు జెమిసన్ గ్రీర్ అన్నారు. ఆ దేశం సొంత నిర్ణయాలు తీసుకోగలదని తెలిపారు. ఇతర దేశాలు ఎవరితో సంబంధాలు కొనసాగించాలి.. ఎవరితో కొనసాగించ కూడదు అనేది మేం చెప్పాలనుకోవడం లేదు. ఈ విషయంలో మేం ఎవర్నీ శాసించడం లేదు అని గ్రీర్ తెలిపారు. రష్యా నుంచి కొనుగోలు చేసే చమురే భారత ఆర్థిక వ్యవస్థకు ఆధారం కాదని అమెరికా వాణిజ్య ప్రతినిధి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు జెమిసన్ గ్రీర్ అన్నారు. అయినా ఇప్పటికే భారత్ తన చమురు కొనుగోళ్లను మాస్కో నుంచి మళ్లిస్తోందని తెలిపారు. న్యూయార్క్‌లో జరిగిన ది ఎకనామిక్ క్లబ్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాతో భారత్‌కు బలమైన సంబంధాలు ఉన్నాయి. కానీ, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో మాస్కో నుంచి చమురును కొనుగోలు చేయలేదు. డిస్కౌంట్ ధరల కారణంగా గత రెండు, మూడేళ్ల నుంచి రష్యా చమురును ఎక్కువగా కొంటోంది. ఇది కేవలం వినియోగం కోసం మాత్రమే కాదు.. ఆ చమురును శుద్ధి చేసి రీసేల్ చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే భారత ఆర్థిక వ్యవస్థకు రష్యా చమురు కొనుగోళు ఒక్కటే బలమైన ఆధారం కాదని అర్థమవుతోంది. అందుకే వారు ఇతర దేశాల నుంచి కొనుగోలు చేయాలని సూచిస్తున్నాం. దీన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాం. ఇప్పటికే వారు ఈ విషయంలో వైవిధ్యభరిత చర్యలు ప్రారంభించడం మేం చూస్తున్నాం అని గ్రీర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. అమెరికాతో వాణిజ్యం కారణంగా భారత్‌కు 40 బిలియన్ డాలర్లకు పైగా మిగులు ఉంటోంది. మేం వారికి విక్రయించే దానికంటే.. భారత్ మాకు అమ్మేవే ఎక్కువ. అయితే, రష్యా చమురును కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌పై యుద్ధానికి పుతిన్‌కు న్యూఢిల్లీ వనరులను అందించినట్లవుతోంది. మాస్కోపై ఒత్తిడి తెచ్చేందుకే భారత్‌పై ఈ స్థాయిలో సుంకాలు విధించాల్సి వచ్చింది. అయితే, టారిఫ్‌ల విషయంలో అమెరికాతో ఆ దేశం గొప్ప డీల్ చేసుకుంటోందని గ్రీర్ వెల్లడించారు.

# ఎకరం రూ.177 కోట్లు



**హైదరాబాద్,,తెలంగాణ దిశ:**హైదరాబాద్‌లోనిరాయదుర్గం ప్రాంతంలో భూమి వేలం రికార్డు సృష్టించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరానికి రూ.177 కోట్లు చొప్పున భూమి పలికింది. టీజీఐఐసీ నిర్వహించిన ఈ వేలంలో, మొత్తంగా ఏడు ఎకరాల 67 సెంట్ల భూమిని ఎంఎస్‌ఎన్ రియాలిటీస్ అండ్‌న్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేజిక్కించుకుం ది. ఈ సంస్థ మొత్తం రూ.1,357 కోట్లకు ఈ భూమి సొంతం చేసు కుంది.టీజీఐఐసీ అధికారుల ప్రకారం, ఈ వేలం రూ.1,357 కోట్లతో పూర్తి అయింది. రాయదుర్గం నాలెడ్జ సిటీ, హైదరాబాద్ షెడ్యూల్డ్ ఏరియాలో భాగంగా ఉన్న ఈ ప్రాంతం, ఐటీ, ఫార్మా, బయోటెక్ వంటి కంపెనీల కార్యాలయాలకు అనుకూలంగా ఉంది. గతంలో రాయదుర్గంలో ఎకరానికి రూ. 100-120 కోట్ల వరకు పలికేవి. ఈ సారి భారీగా పెరిగాయి. ఈ వేలంలో పాల్గొన్న మరో కొన్ని సంస్థలు కూడా పోటీ పడ్డాయి, కానీ ఎంఎస్‌ఎన్ రియాలిటీస్ అత్యధిక బిడ్‌తో విజయం సాధించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఉన్న ఈ భూమి, టీజీఐఐసీ అభివృద్ధి చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్‌లో భాగం. వేలం ప్రక్రియలో మొత్తం 7.67 ఎకరాల భూమి వేలం వేశారు. ఎకరానికి రూ.177 కోట్లు ధర నిర్ణయమై, మొత్తం మొత్తంగా రూ.1,357 కోట్లు వసూలైంది. ఈ ధరలో భూమి అభివృద్ధి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు కూడా చేరుతాయి. ఐటీ కారిడార్ మధ్యలో నాలెడ్జ్ సిటీ, ఫార్మా సిటీ, ఐటీ పార్కుల మధ్య ఈ స్థలం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్లాన్. గత రెండు సంవత్సరాలుగా ఇక్కడ భూమి ధరలు రెండు రెట్లు పెరిగాయి. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి విపులమైన ఆదాయం లభించడంతో, మరిన్ని ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు మార్గం సుగమమవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఎంఎస్‌ఎన్ రియాలిటీస్ అండ్‌న్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ. ఈ సంస్థ గతంలో కూడా రాయదుర్గం ప్రాంతంలో పెద్ద భూములు కొనుగోలు చేసి, కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు అభివృద్ధి చేసింది. ఈ కొత్త భూమిపై ఐటీ పార్కులు, కార్పొరేట్ ఆఫీసులు నిర్మించే అవకాశం ఉంది. టీజీఐఐసీ ఎండీ శశాంక మాట్లాడుతూ.. తాజా ధర రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో మునుపటి రికార్డులను బద్దలు కొట్టిందని తెలిపారు. 2022లో కోకాపేట నియోపోలీస్‌లో జరిగిన వేలంలో ఎకరాకు రూ.100.75 కోట్లు గరిష్ఠ ధర పలికిన రికార్డును.. ఈ రాయదుర్గం నాలెడ్జ్ సిటీ వేలం అధిగమించింది. కొత్త రికార్డు ధర రూ.177 కోట్లు కావడంతో.. ఇది గత కోకాపేట ధర కంటే దాదాపు 75% అధిక వృద్ధిని సాధించినట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం పారదర్శక, వ్యాపారానుకూల వాతావరణాన్ని నిర్మిస్తోందని.. పెట్టుబడిదారులు హైదరాబాద్ భవిష్యత్తుపై ఉంచిన నమ్మకానికి ఈ వేలం నిదర్శనమని శశాంక పేర్కొన్నారు. ఈ వేలాన్ని జేఎల్‌ఎల్ ఇండియా, ఎంఎస్టీసీ సంస్థల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు.ఒకవైపు రాయదుర్గంలో వాణిజ్య భూములకు భారీ ధరలు పలకగా.. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌లో నివాస భూములు సైతం రికార్డు స్థాయి ధరలను నమోదు చేశాయి. సోమవారం జరిగిన బహిరంగ వేలంలో 513 చదరపు గజాల విస్తీర్ణంలోని ఒక ప్లాట్‌కు చదరపు గజం (చ.గ.) ధర రూ.1.14 లక్షలు పలికింది. హెచ్‌ఐజీ కేటగిరీకి చెందిన మరో ప్లాట్ చ.గ. 4 ఫ్లాట్లకు గాను హౌసింగ్ బోర్డుకు రూ.44.24 కోట్ల ఆదాయం లభించింది. వేలంలో పాల్గొన్న 27 మంది బిడ్డర్ల కారణంగా చ.గ. సగటు ధర రూ.91,947గా నమోదైంది. ఈ డబుల్ రికార్డులతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరింత జోరును సంతరించుకుంది.

# సంక్షేమ పథకాలు కలిసొస్తాయా

**విజయవాడ,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తిరిగి ఎన్నికలు ఎప్పుడు జరిగినా గట్టెక్కిస్తాయని భావిస్తున్నట్లుంది. అందుకే ఆయన పదే పదే సంక్షేమం పదాన్ని వల్లె వేస్తున్నారు. అభివృద్ధి అన్న మాట కంటే ఎక్కువగా సంక్షేమం అనే పదమే ఎక్కువ సార్లు ఆయన నోట వినిపిస్తుంది. గత పదిహేను నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసింది. పింఛన్లను నాలుగు వేల రూపాయలకు పెంచడంతో పాటు, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు, ఆటో డ్రైవర్లకు పదిహేను వేల రూపాయలు వంటి పథకాలను అమలు చేశారు. వీటితో పాటు తల్లికి వందనంతో పాటు అన్నదాతకు అండగా నిలుస్తూ అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేశారు. సంక్షేమం విషయంలో చంద్రబాబు ను ఎవరూ తప్పుపట్ట లేరు. గత మూడు దఫాలుగా... నిజానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గత మూడు దఫాలు సంక్షేమం అమలు చేసిన దానికంటే ఎక్కువగా ఈ టర్మ్ లో అమలు చేసి చూపుతున్నారు. గతంలో మూడు దఫాలు ఆయన విజన్ తో పనిచేసేవారు. సంక్షేమం అనేది ఆయనకు లీస్ట్ ప్రయారిటీగా ఉండేది. రాష్ట్ర భవిష్యత్ అంటూ సుదూర దృష్టితో ఆలోచించి నిర్ణయాలు తీసుకునే వారు. కానీ ఈసారి మాత్రం చంద్ర బాబు నాయుడు అందుకు భిన్నంగా కనిపిస్తున్నారు. కార్యకర్తల సంక్షే మాన్ని కూడా పూర్తిగా పక్కన పెట్టేశారు. ఇప్పుడంతా సంక్షేమ మంత్ర మే ఆయన నోటి నుంచి వినిపిస్తుండటం ఒకింత పార్టీ నేతలకు ఆశ్చర్యం కలిగిస్తుంది. చంద్రబాబు నాయుడు తన పై ఉన్న అపవా దును చెరిపేసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు కనిపిస్తుంది. ఎందుకంటే చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అమలు చేయరు అన్న వారి నోళ్లను మూయించడానికే సంక్షేమాన్ని భారమైనా భుజానకెత్తు కున్నారంటున్నారు.అయితే సంక్షేమాన్ని అమలు చేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే రెండోసారి విజయం సాధించారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలోనూ అనేక సంక్షేమ పథకాలను ఇబ్బడి ముబ్బడి గా అమలు చేసిన కేసీఆర్ ను కూడా ప్రజలు ఓడించారు. ఇక గత ప్రభుత్వ హయాంలో దాదాపు 2.75 లక్షల కోట్ల రూపాయల ను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశానని జబ్బలు చరుచుకున్న జగన్ ను కూడా పక్కన పెట్టేశారు. అంటే సంక్షేమం ఎప్పటికప్పుడు టర్న్ అవుతుందా? అన్నది మాత్రం ఇక్కడ అర్థం కావడం లేదు. ఎవరు అధికారంలోకి వచ్చినప్పటికీ గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల కంటే ఒకింత ఎక్కువే ఇవ్వాల్సి ఉంటుంది. కోతలు పెట్టడా నికి వీలుండదని భావించి ప్రజలు మార్పును కోరుకుంటే సంక్షేమ మంత్ర పనిచేయదని చెప్పాలి. అందుకే చంద్రబాబు పదే పదే సంక్షేమం నినాదాన్ని అందుకున్నప్పటికీ ఫలితాలు మాత్రం చివర వరకూ చెప్పలేమన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. రానురాను రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు దిగజారిపోవడమే తప్పించి పెరగడం జరగదని తెలిసినా పాలకులు మాత్రం సంక్షేమం వైపునకు పరుగులు తీయడం కొన్నివర్గాల నుంచి పెదవి విరుపులు వినిపిస్తున్నాయి.



# సంక్షేమమేది?

అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం వెలగబెడుతున్నా.. హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనాపాలనా పట్టించుకునే వారేలేరు. ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. పార్వతీపురం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశా లలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థిను లు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లకు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లలో చికిత్స పొందుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్ధాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. 39 (ఎఫ్) రాజ్యాంగ అధికరణం ప్రకారం ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ పీడన, వెలివేతల నుంచి కాపాడటం ప్రభుత్వాల బాధ్యత. 46వ అధికరణం ప్రకారం అణగారిన వర్గాల విద్య, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యత నిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానా లతో విద్య అంగడి సరుకుగా మారిపోయింది. రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కాయకష్టం చేసే వారికి రోజూ పనులు దొరక్కపోవడం, ఉంటుందో, ఊడుతుందో తెలీని ప్రైవేటు ఉద్యోగాలు, తగ్గిపోయిన వేతనాలు, పెరిగిన పని గంటలు, కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో రాష్ట్రం లో, పేద, అణగారిన వర్గాలకు చెందిన నాలుగు లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి.

రాష్ట్రంలో 65 హాస్టళ్లను పరిశీలించిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ%॰% నర్సీపట్నంలోని ఓ బాలికల హాస్టల్‌లో 228 మంది విద్యార్థినులకు ఒకే మరుగుదొడ్డి, ఒకటే బాత్రూమ్ ఉండటంసహా అనేక సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ పరిస్థితిపై చలించిపోయిన రాష్ట్ర హైకోర్టు విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు లేకపోతే ఎలా? అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి? మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకోబెడతామా? ఏటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు ఏమవుతున్నాయి? నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) గైడ్‌లైన్స్ ప్రకారం మౌలిక వసతులన్నీ ప్రభుత్వమే కల్పించాలంటూ గత జులైలో ప్రభుత్వాన్ని ఆదేశించింది. జిల్లా సీనియర్ అధికారులు నెలవారీగా తనిఖీలు చేయాలని, ఆ నివేదికలను తెప్పించుకోవాలని సిఎస్‌లను ఆదేశించింది. హైకోర్టు ఇంత ఆగ్రహం వ్యక్తం చేసినా%॰% పరిస్థితుల్లో ఏమాత్రం చలనం లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్‌ఒ సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాట్లో లేకపోవడమే విద్యార్థినుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతెలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోకపోవడం సమంజసమా? బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా%॰% మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశువులకు హాస్టల్ అనడం సమంజసమేనా? కేరళలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో, ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరం పెరగడానికి అక్కడి ప్రభుత్వ విధానాలే కారణమని గుర్తించాలి. ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం

# అప్పులు తీర్చలేక పురుగుల మందు తాగి యువకుడు మృతి..


కాల్వ శ్రీరాంపూర్: మండలంలోని పేగడపల్లి గ్రామానికి చెందిన యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. పెగడపల్లి గ్రామానికి చెందిన గోపగోని అజయ్ కుమార్ బీటెక్ ఫెయిల్ అవ్వడంతో, మద్యానికి, ఇతరత్రా జల్సాలకు అలవాటు పడి స్వగ్రామమైన పేగడపల్లికి వచ్చి వ్యవసాయం పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఆ క్రమంలో, వ్యవసాయ పనుల పెట్టుబడి కొరకు అని తండ్రి సదయ్యతో అప్పులు తెప్పించి ఆ డబ్బుతో మద్యానికి ఖర్చు చేసి అధికంగా రూ.5 లక్షల అప్పు అయ్యాడు. ఇక అప్పులు తీర్చలేక మానసికంగా కుంగిపోయిన మృతుడు అజయ్, గత రోజున తన వ్యవసాయ పొలం వద్దనే గడ్డి మందు తాగాడు. అంతేకాకుండా తానే స్వయంగా బంధువులకు పురుగుల మందు తాగినట్లు సమాచారం ఇవ్వడంతో, వెంటనే కుటుంబ సభ్యులు వ్యవసాయ క్షేత్రం వద్దకు చేరుకుని చికిత్స నిమిత్తం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స కొనసాగిస్తుండగా మృతి చెందాడు. ఇక మృతుడి తండ్రి గోపగాని సదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్టు ఎస్సై తెలిపారు.



# సినిమా..

## బ్లాక్ డ్రెస్సులో జాన్వీ కపూర్ గ్లామర్ షో






ముంబై: జాన్వీ కపూర్ తన ఫ్యాషన్ లుక్స్‌తో స్టన్ చేస్తోంది. జాన్ గల్లియానో బ్లాక్ కలర్ డ్రెస్సులో జిగేల్మంది ఆ బ్యూటీ. 1986 ఫాలన్ ఏంజిల్స్ కలెక్షన్‌కు చెందిన డ్రెస్సింగ్‌ను జాన్వీ ధరించింది. ఫ్రాన్స్ ఉద్యమ కాలంతో 1986 కలెక్షన్‌కు లింకు ఉన్నది. ప్రాచీన గ్రీకు, రోమన్స్‌కు చెందిన సాధారణ స్టయిల్‌లో డ్రెస్సు ఉంటుంది. గల్లియానో డిజైన్‌లో చాలా లైటర్ ఫ్యాబ్రిక్స్ ఉంటాయి. బ్లాక్ చార్‌కోల్ షేడ్‌లో ఉన్న సీజర్ ప్లీట్ డ్రెస్సును జాన్వీ వేసుకున్నది. ఆ ఔట్‌ఫిట్‌కు స్కాలోప్ నెక్‌లైన్ ఉంది. లాంగ్ స్లీవ్స్, కర్వ్ పౌచ్ ప్యాకెట్లు కూడా ఉన్నాయి. ఇక షర్ట్‌కు కూడా క్రాసోవర్ సీజర్ కట్టింగ్‌తో డిజైన్ ఉంది. రియా కపూర్ ఈ డ్రెస్సును స్టయిల్ చేసింది. ఈ ఔట్‌ఫిట్‌కు తగినట్లు హై హీల్స్ వేసుకుంది జాన్వీ. క్లచ్ అండ్ డార్క్ సన్‌గ్లాసెస్ కూడా పెట్టుకుంది ఆ క్యూటీ.

## రూ.308 కోట్ల క్లబ్‌లో ‘ఓజీ’..




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ‘ఓజీ’ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లతో సునామీ సృష్టిస్తోంది. ఒకవైపు నుంచి బాక్సాఫీస్ వద్ద కాంతార నుంచి గట్టి పోటి ఎదురవుతున్న కూడా కలెక్షన్ల మాత్రం తగ్గట్లేదు. తాజా సమాచారం ప్రకారం 11 రోజుల్లో ఈ చిత్రం రూ.308 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ వసూళ్లతో, 2025లో అత్యధిక గ్రాస్ సాధించిన తెలుగు చిత్రంగా ‘ఓజీ’ సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఇంతకుముందు ఈ రికార్డు వెంకటేష్ నటించిన ‘సంక్రాంతికి వస్తున్నాం’(రూ.303 కోట్లు)సినిమా పేరిట ఉంది. అలాగే ఈ సినిమా పవన్ కళ్యాణ్ సినీ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. సుజీత్ దర్శకత్వం వహించిన ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాలో పవన్ కళ్యాణ్ ‘ఓజస్ గంభీరా’ అనే పాత్రలో స్టైలిష్‌గా కనిపించారు. ఈ విజయంతో దర్శకుడు సుజీత్ ఈ సినిమాకు ప్రీక్వెల్ మరియు సీక్వెల్‌లను కూడా నిర్మించనున్నట్టు ప్రకటించారు.

## త్రిష కెరియర్ ను ‘విశ్వంభర’ పరిగెత్తిస్తుందా?



త్రిష .. దాదాపు పాతికేళ్ల కెరియర్ ను చూసిన నాయిక. తెలుగు .. తమిళ భాషల్లో స్టార్ డమ్ ను చూసిన బ్యూటీ. అలాంటి త్రిషకి ఆ మధ్య కాలంలో అవకాశాలు తగ్గుతూ వెళ్లాయి. ఆ సమయంలో ఆమె నాయికా ప్రధానమైన కథలను చేస్తూ వెళ్లింది. ఆ క్రమంలో ‘రాంగీ’ ‘ది రోడ్’ ‘96’ వంటి సినిమాలు ఆమె కెరియర్ ను మరికాస్త ముందుకు నడిపించాయి. ఈ నేపథ్యంలోనే త్రిషను సినిమా ఫంక్షన్ కి సంబంధించిన ఒక వేదికపై చూసి అందరూ షాక్ అయ్యారు. అందుకు కారణం గతంలో కంటే ఆమె ఇప్పుడు మరింత గ్లామరస్ గా ఉండటమే. త్రిష గురించి .. ఆమె గ్లామర్ గురించి సోషల్ మీడియాలో సందడి సాగింది. దాంతో ఆమెకి మళ్లీ పెద్ద బ్యానర్ల నుంచి .. సీనియర్ స్టార్స్ సినిమాల నుంచి కాల్స్ వెళ్లడం మొదలైంది. అలా ఆమె రజనీకాంత్ కమల్ వంటి సీనియర్ స్టార్స్ సరసన..విజయ్ – అజిత్ వంటి స్టార్స్ జోడీగా మెరిసింది. గ్లామర్ పరంగా త్రిష ఆ సినిమాలకి చాలా హెల్ప్ అయింది. కానీ ఆ సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోవడం ఆమె అభిమానులను నిరాశ పరిచింది. ఈ క్రమంలోనే తమిళంలో ఆమె సూర్య సినిమా ‘కరుప్పు’లో నటిస్తోంది. ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్న ఈ సినిమాకి ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక తెలుగులో ఆమె చిరంజీవి సరసన ‘విశ్వంభర’లో కనిపించనుంది. ఈ రెండు సినిమాలు వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఈ వయసులోను గ్లామర్ పరంగా మంచి మార్కులు కొట్టేసిన త్రిషకు ఇప్పుడు ఒక పెద్ద హిట్ అవసరం. ఆమె కోరుకుంటున్న విజయాన్ని ‘విశ్వంభర’ అందిస్తుందా? ఆమె కెరియర్ ను పరిగెత్తిస్తుందా? అనేది చూడాలి.

## అందాన్ని తప్పించుకుని తిరుగుతున్న అదృష్టం!



ఇప్పుడంటే రాన్రాను తెరపై కథానాయికలకు చోటు లేకుండా పోతోందిగానీ, ఒకప్పుడు ముగ్గురేసి హీరోయిన్స్ సందడి చేసిన సినిమాలు ఉన్నాయి. ఆ ముగ్గురి వైపు నుంచి చూపించలేని గ్లామర్ ను కొసరు వేయడానికి ఓ ఐటమ్ గాళ్ కావలసి వచ్చేది. ఎందుకంటే సినిమాకి కథాకథనాలు ఎంత అవసరమో, గ్లామర్ కూడా అంతే అవసరమని భావించేవారు. వాళ్ల అభిప్రాయం సరైనదేనని మాస్ ఆడియన్స్ నిరూపించేవారు.అయితే ఆ మధ్య కాలంలో ఓ అందాల హీరోయిన్ తెరపై తెల్ల కలువలా విరిసింది. విశాలమైన కళ్లతో .. విరుగుడు లేని చూపులతో కుర్రకారు ప్రేక్షకులకు కునుకు లేకుండా చేసింది. చక్కని కనుముక్కుతీరుతో వెండితెరకు వెలుగు తీసుకొచ్చిన బ్యూటీగా ఆమెను గురించి చెప్పుకున్నారు. ఆ సుందరి పేరే అనూ ఇమ్మాన్యుయేల్. అనూ లోని ప్రత్యేకమైన ఆకర్షణ ఆమెకి వరుస అవకాశాలు దక్కేలా చేశాయి. దాంతో ఈ బ్యూటీ ఒక రేంజ్ లో దూసుకెళ్లడం ఖాయమని అంతా అనుకున్నారు.

నాని ‘మజ్ను’తో ఎంట్రీ ఇచ్చిన ఈ సుందరి, ‘అజ్ఞాతవాసి’ .. ‘నా పేరు సూర్య’ సినిమాలతో టాప్ హీరోయిన్ కేటగిరీలోకి వెళ్లిపోతుందని అభిమానులు అనుకున్నారు. కానీ ఆ సినిమాలు మాత్రమే కాదు, ఆ తరువాత చేసినవి కూడా సరిగ్గా ఆడలేదు. ఇప్పుడు కొత్త ప్రాజెక్టులకు సంబంధించి ఈ కోల కళ్ల భామ పేరు ఎక్కడా వినిపించడం లేదు. అదృష్టం ఎదురుపడితే అమ్మడు తప్పుకుపోయిందా? లేదంటే అదృష్టమే తప్పించుకుని పోయిందా? అనేదే అభిమానులకు అర్థం కానీ ప్రశ్నగా మిగిలిపోయింది.

## ఇక ఆషికా రంగనాథ్ ను ఆపడం కష్టమే!





వెండితెరపై వెలుగు రేఖలా తళుక్కున మెరిసే కథానాయికలు కొందరైతే, వెన్నెల ధారలా తెరపై నుంచి జారిపోయి ప్రేక్షకుల గుండె గదుల్లోకి చేరిపోయే కథానాయికలు మరికొందరు. అందం .. ఆకర్షణతో పాటు నాజూకుతనంతో ఆకట్టుకునే అలాంటి కథానాయికల జాబితాలో ఆషికా రంగనాథ్ ఒకరుగా కనిపిస్తారు. ఆషికా అంటే ఆకాశం నుంచి జారిపోయిన అందాల చందమామ అనే విషయం ఆడియన్స్ కి తొలి సినిమాతోనే అర్థమైపోయింది. ‘అమిగోస్’ సినిమాతో తెలుగు తెరకి పరిచయమైన ఈ తమలపాకు లాంటి అమ్మాయి, ఆ తరువాత ‘నా సామిరంగ’ సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకి ఆమె గ్లామర్ ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. దాంతో ఆ సినిమాకి వెళ్లిన వాళ్లంతా థియేటర్లలో తమ మనసులు పారేసుకునే బయటికి వచ్చారు. ఇక ఈ సుందరి ఇక్కడ వరుసబెట్టి సినిమాలు చేయడం ఖాయమని అనుకున్నారు .. కానీ అలా జరగలేదు. ఆషికా ఆచితూచి కథలను ఎంచుకోవడమే ఇందుకు కారణమని అనుకోవాలి. ప్రస్తుతం ఆమె తెలుగులో ‘విశ్వంభర’ .. తమిళంలో ‘సర్దార్ 2’ .. కన్నడలో ‘గత వైభవ’ సినిమాలతో బిజీగా ఉంది. ఈ కన్నడ సినిమా వచ్చేనెల 14వ తేదీన థియేటర్లకు రానుంది. ఇక ‘సర్దార్ 2’.. ‘విశ్వంభర’ కూడా భారీ అంచనాలు ఉన్న ప్రాజెక్టులే. ఈ సినిమాలు హిట్ కొడితే ఇక ఆషికను ఆపడం కష్టమేననే టాక్ బలంగా వినిపిస్తోంది. సీనియర్ స్టార్ హీరోల సరసన ఆమె బిజీగా కావడం ఖాయమేనని అంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## వయసు ఓ సంఖ్య మాత్రమే.. స్టైలిష్ ఫోటోషూట్‌తో చిరంజీవి

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన ఎనర్జీతో, స్టైలిష్ లుక్స్‌తో అభిమానులను అబ్బురపరిచారు. ఇటీవల రవి స్టూడియోస్ వారి ఆధ్వర్యంలో ఆయన ఇంట్లో నిర్వహించిన ఫోటోషూట్ లో చిరంజీవి మార్చిన ఐదు నుంచి ఆరు కాస్ట్యూమ్స్‌కి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. 70 ఏళ్ల వయసులోనూ చిరు ఇంత యంగ్ లుక్ లో కనిపించడం చూసి నెటిజన్లు ఆశ్చర్యంతో.. 70 ఏళ్ల వయసులోను 40 ఏళ్ల కుర్రాడిలా అదరగొట్టేస్తున్నారు అని కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పర్యావరణ పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటివి మన ఆరోగ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తున్న ఈ రోజుల్లో చిరంజీవిలాంటి హీరోలు చూపిస్తున్న ఫిట్‌నెస్ నిజంగా స్ఫూర్తిదాయకం. ఇది దేవుని వరమో లేకుంటే, ఫిట్‌నెస్ పట్ల పట్టుదల ఫలితమో కాని, ఆయనలోని స్టైల్, గ్రేస్ మాత్రం అసలే తగ్గడం లేదు. ఇటీవల ‘మన శంకరవరప్రసాద్ గారు’ చిత్రంలోని “మీసాల పిల్ల” పాట ప్రోమోలో చిరంజీవి స్టైలింగ్ పై కొంత మంది విమర్శలు చేశారు. అయితే తాజా ఫోటోషూట్ ద్వారా చిరు అటువంటి కామెంట్లకు స్టైలిష్‌గా సమాధానం ఇచ్చినట్లే భావిస్తున్నారు అభిమానులు. ఇక ఈ ఫోటోలు చూస్తే చాలు, ఏం హ్యాండ్సమ్,
ఏం ఛరీష్మా అన్న ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ‘భోళా శంకర్’ సినిమా తర్వాత చిరంజీవి కొంత గ్యాప్ తీసుకున్నారు. కానీ 2025లో ఆయన బిజీ బిజీగా ఉన్నారు. జనవరిలో ‘మన శంకరవరప్రసాద్ గారు’ థియేటర్లకు రాబోతుండగా, ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. వేసవిలో ‘విశ్వంభర’ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డైరెక్టర్ బాబీ తో ఒక పవర్‌ఫుల్ యాక్షన్ మూవీ కూడా డిసెంబరు లేదా జనవరిలో సెట్స్ పైకి వెళ్లనుంది. అంతేకాదు, డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల తో ఓ వయలెంట్ డ్రామా చేయనుండగా, ఇందులో చిరంజీవి సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215